జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

రంగారెడ్డి | సోమవారం 17 మార్చి 2025 | సంపుటి : 15 | సంచిక : 193 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from: GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

# ఊపిరి పోసుకున్న అమరావతి





- ఇక సూపర్ ఫాస్ట్ గా అమరావతి నిర్మాణం...
- సీఎం చంద్రబాబు సమక్షంలో సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం
- అమరావతి నిర్మాణం దిశగా కీలక ముందడుగు
- రూ.11 వేల కోట్ల నిధులు అందించనున్న హడ్కో
- జనవరి 22న హడ్కో బోర్డు ఆమోదం తెలిపిన మేరకు ఒప్పందం

ప్రజాజ్యోతి అమరావతి

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం దిశగా మరో కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో నేడు సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠ పాల్గొన్నారు. ఒప్పందం మేరకు ఏపీ రాజధాని అమరావతిలోని నిర్మాణాల కోసం రూ.11 వేల కోట్ల రుణం ఇవ్వనుంది. జనవరి 22న హడ్కో బోర్డు సమావేశంలో అమరావతికి నిధుల మంజూరుకు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. ఆ మేరకు నేడు హడ్కో... ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. త్వరలోనే హడ్కో నిధులు విడుదల చేయనుంది. కూటమి ప్రభుత్వంతో అమరావతి అభివృద్ధి పరుగు పెడుతోంది. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి హయాంలో నిర్వీర్యమైన రాష్ట్ర రాజధాని ఊపిరి పీల్చుకుంటోంది. ప్రతిష్టాత్మక హ్యాపీనెస్ట్ ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కబోతోంది. - మిగతా3లో



## జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన'గా మార్చారు


- ఇటీవల జనసేన ఆవిర్భావ సభలో పవన్ వ్యాఖ్యలు
- పవన్ వ్యాఖ్యలపై స్పందించిన షర్మిల
- పవన్ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరానా జీర్ణించుకున్నట్టుందని విమర్శలు

ప్రజాజ్యోతి అమరావతి

జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆమె స్పందించారు. పవన్ కల్యాణ్ ... చేగువేరా, గద్దర్ అన్న సిద్ధాంతాలకు నీళ్ళొదిలేశారని... ఇప్పుడు ఆయన మోదీ, అమిత్ షా సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకున్నారని విమర్శించారు. పవన్ మాటలు చూస్తుంటే ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరాన జీర్ణించుకున్నట్టు కనిపిస్తోందని పేర్కొన్నారు. - మిగతా3లో

## అమరావతిలో 58 అడుగల పొట్టి శ్రీరాములు విగ్రహం

- తెలుగువారి చరిత్ర ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు గుర్తుంటారు
- అమరజీవి నివాసాన్ని మ్యూజియంగా తీర్చిదిద్దుతాం
- ఆయన స్వగ్రామంలో ఆధునిక వసతులతో ఆరోగ్య కేంద్రం, హైస్కూల్
- పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు
- అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం.. సీఎం చంద్రబాబు వెల్లడి
- 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్న ఏపీ సీఎం
- పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ప్రకటన



ప్రజాజ్యోతి అమరావతి

ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు కోసం 58 రోజుల పాటు కఠోర దీక్ష చేసి ఆత్మ బలిదానం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని 58 అడుగుల ఎత్తుతో అమరావతి రాజధానిలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. వచ్చే జయంతి నాటికి ఈ విగ్రహ నిర్మాణం పూర్తిచేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అమరావతిలోనే మెమోరియల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అదే విధంగా పొట్టి శ్రీరాములు స్వగ్రామమైన పడమటిపల్లిలోని నివాసాన్ని మ్యూజియంగా రూపుదిద్దుతామని, గ్రామంలో ఆధునిక వసతులతో ఆరోగ్య కేంద్రం, హైస్కూల్ భవనాన్ని నిర్మిస్తామని అన్నారు. గ్రామస్తుల విన్నపం మేరకు బకింగ్ హామ్ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో నిర్వహించిన శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో సీఎం - మిగతా3లో



## శాంతి వైపే భారత్ అడుగులు

- వైరం ఎప్పటికీ కోరదు..
- భారతదేశం శాంతి గురించి మాట్లాడినప్పుడల్లా ప్రపంచం దాని మాట వింటుంది
- ఇది గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీ పుట్టిన భూమి
- ప్రకృతితో లేదా ప్రపంచ దేశాలతో భారతదేశం ఎప్పుడూ ఎలాంటి వైరాన్ని కోరుకోదు
- ప్రకృతితో లేదా దేశాల మధ్య కలహాలు కోరుకోం
- ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు




## హైపర్‌లూప్ 'పాడ్'.. అరగంటలో 350 కిలోమీటర్ల ప్రయాణం

- ఆసియాలో అతి పొడవైన హైపర్‌లూప్ ట్యూబ్ (410 మీ) త్వరలో అందుబాటులోకి
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ సహాయంతో అభివృద్ధి చేస్తున్న హైపర్‌లూప్ ట్యూబ్
- 'భారత్‌లో త్వరలోనే ప్రపంచంలోనే అతి పొడవైన హైపర్‌లూప్ ట్యూబ్ అవుతుంది.

## పార్టీ కమిటీలను వెంటనే పూర్తి చేయాలి

- ఏ నియోజకవర్గంలో కూడా జాప్యం జరగకూడదు
- జనరల్ సెక్రటరీలు, రీజనల్ కోఆర్డినేటర్లు, కేంద్ర కార్యాలయం నుంచి ఇంఛార్జ్‌లు అందరూ అందుబాటులో ఉంటారు
- కమిటీల విషయంలో జాప్యం జరగడానికి వీల్లేదని జగన్ చెప్పారు
- కమిటీల పై సీరియస్ గా దృష్టిపెట్టాలి



ప్రజాజ్యోతి తాడేపల్లి

ప్రతీ నియోజకవర్గంలోనూ వైఎస్సార్‌సీపీ కమిటీలు వెంటనే పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలతో సజ్జల టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు, రీజనల్ కోఆర్డినేటర్లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శులు, ఇతర ముఖ్యనేతలు టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ కమిటీల విషయంలో ఎటువంటి జాప్యం జరగకూడదని సజ్జల ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో కమిటీల ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం జనరల్ సెక్రటరీలు, రీజనల్ కో ఆర్డినేటర్లు, కేంద్ర కార్యాలయం నుంచి ఇంచార్జులు అందరూ అందుబాటులో ఉంటారన్నారు. కమిటీల విషయంలో జాప్యం జరగడానికి వీల్లేదని ఇప్పటికే వైఎ?స్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ స్పష్టం చేసిన సంగతిని సజ్జల ఈ సందర్భంగా గుర్తు చేశారు. కమిటీల ఏర్పాటుపై సీరియస్ గా దృష్టిపెట్టాలని, జిల్లా అధ్యక్షులు వెంటనే వీటిపై స్పందించాలని సజ్జల సూచించారు. ప్రజా పాలనను గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష - మిగతా3లో

# శాంతి వైపే భారత్ అడుగులు

ప్రధాని మోదీ, ఏఐ పరిశోధకుడు లెక్స్ ఫ్రిడ్‌మెన్ మధ్య ఆసక్తికరమైన పాడ్‌కాస్ట్ ఒకటి సాగింది. కొద్దిసేపటి క్రితమే విడుదలైన ఈ పాడ్‌కాస్ట్‌లో మోదీ తన జీవితంలోని పలు ఆసక్తికర విషయాలను, చిన్ననాటి అంశాలను పంచుకున్నారు. అలాగే భారత్ శాంతి అన్వేషణ, పాకిస్తాన్‌తో సంబంధాలతో సహా అనేక అంశాల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ.. భారతదేశం శాంతి గురించి మాట్లాడినప్పుడల్లా ప్రపంచం దాని మాట వింటుందని. ఎందుకంటే ఇది గౌతమ బుద్ధుడు, మహాత్మా గాంధీ పుట్టిన భూమి. ప్రకృతితో లేదా ప్రపంచ దేశాలతో భారతదేశం ఎప్పుడూ ఎలాంటి వైరాన్ని కోరుకోదని ప్రధాని మోదీ అన్నారు.

'మనం శాంతి గురించి మాట్లాడినప్పుడల్లా ప్రపంచం భారత్ మాట వింటుంది. ఎందుకంటే ఇది గౌతమ్ బుద్ధా, మహాత్మా గాంధీ పుట్టిన భూమి. మనది సామరస్యాన్ని సమర్థించే దేశం. ప్రకృతితో లేదా దేశాల మధ్య కలహాలు కోరుకోం. మనం శాంతిని నెలకొల్పేవారిగా వ్యవహరించగలిగిన చోట, ఆ బాధ్యతను సంతోషంగా స్వీకరించాం' అని ప్రధానమంత్రి అన్నారు. తన బలం మోదీ కాదు, దేశంలోని 1.4 బిలియన్ ప్రజలు. తాను ప్రపంచ నాయకులతో కరచాలనం చేసినప్పుడల్లా, కరచాలనం చేసేది మోదీ కాదు, భారతదేశ ప్రజలే. తను ఎక్కడికి వెళ్ళినా, వేల సంవత్సరాల అనాదిగా సంస్కృతి, వారసత్వాన్ని తనతో తీసుకువెళతానని ప్రధాని మోదీ అన్నారు. వేల సంవత్సరాల వేద సంప్రదాయం, స్వామి వివేకానంద బోధనలను తనతో ప్రతీ చోటకు తీసుకెళ్తానని ప్రధాని మోదీ అన్నారు.



**బాల్యంలో పేదరికం.. కానీ ఎప్పుడూ అది బరువుగా అనిపించలేదు: ప్రధాని మోదీ**

అమెరికన్ పాడ్‌కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్ ప్రధాని మోదీతో 3 గంటల పాటు ఐకానిక్ ఇంటర్వ్యూ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇందులో మోదీ పలు ఆసక్తికర అంశాలు పంచుకున్నారు. ముఖ్యంగా తన జీవితంలోని బాల్య అనుభవాలు, పేదరికం, ప్రజా జీవితంలో తన ప్రయాణం, రాజకీయ జీవితం గురించి మోదీ మాట్లాడారు. తాను ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ఉన్న రోజుల గురించి, హిందూ మతం గొప్పతనం గురించి కూడా వివరించారు.

**'బాల్యంలో పేదరికం అనుభవించా కానీ..' ప్రధాని మోదీ**

ఈ పోడ్‌కాస్ట్‌లో ప్రధాని మోదీ తన బాల్య జీవితంలోని పలు సంఘటనలను గుర్తు చేసుకుంటూ.. చిన్నతనంలో పేదరికంలో పెరిగినప్పటికీ, తాను దాని బరువును ఎప్పుడూ అనుభవించలేదని అన్నారు. కష్టాల మధ్య కూడా, తాను ఎప్పుడూ లేమిని అనుభవించలేదని ఆయన గుర్తు చేసుకున్నారు. నాటి విషయాలను ఆయన గుర్తుచేసుకుంటూ.. చిన్న తనంలో తన మామ తనకు తెల్లటి కాన్వాస్ బూట్లు ఎలా బహుమతిగా ఇచ్చాడో, వాటిని స్కూల్లో అరిగిపోయిన చాక్‌పీస్‌తో ఎలా పాలిష్ చేశాడో వంటి విషయాలను పంచుకున్నారు. జీవితంలోని ప్రతి దశను కృతజ్ఞతతో స్వీకరించానని అన్నారు. అలాగే పేదరికాన్ని ఎప్పుడూ పోరాటంగా, బరువుగా చూడలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**మోదీతో ఇంటర్వ్యూ కోసం 45 గంటలు ఉపవాసం ఉన్నాను: లెక్స్ ఫ్రిడ్‌మాన్**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఇంటర్వ్యూ చేయబోతున్నందుకు గౌరవసూచకంగా తాను ఏకంగా 45 గంటలపాటు ఉపవాసం ఉన్నట్లు లెక్స్ ఫ్రిడ్‌మాన్ వెల్లడించాడు. ఆయన కేవలం నీళ్లు మాత్రమే తాగినట్లు తెలిపాడు. తన ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ ఉపవాసంపై తన దృక్పథాన్ని కూడా పంచుకున్నారు. ఇంద్రియాలను పదును పెట్టడంలో, మానసిక స్పష్టతను పెంచడంలో, క్రమశిక్షణను పెంపొందించడంలో ఉపవాసం పాత్రను నొక్కి చెప్పారు. ఉపవాసం అనేది కేవలం భోజనం మానేయడం మాత్రమేకాదని, ఇదొక శాస్త్రీయ ప్రక్రియ అని మోదీ అన్నారు. ఉపవాసం సాంప్రదాయ, ఆయుర్వేద పద్ధతులతో లోతుగా అనుసంధానించబడిందని ఆయన వివరించారు. శరీర నిర్విషీకరణకు సహాయపడటానికి ఉపవాసం ముందు తాను బాగా హైడ్రేట్ అవుతానని ప్రధాని మోదీ తెలిపారు. ఉపవాసం తనను మరింత శక్తివంతం చేస్తుందని, బద్ధకం వీడి మరింత కష్టపడి పనిచేయడానికి ఉపయోగపడుతుందని మోదీ

కాగా జనవరి 19న ఫ్రిడ్‌మాన్ ప్రధాని మోదీతో కలిసి పాడ్‌కాస్ట్ నిర్వహించగా.. మార్చి 16న దానిని విడుదల చేశారు. మోదీని అత్యంత ఆకర్షణీయమైన వ్యక్తి అని ఫ్రిడ్‌మాన్ అభివర్ణించాడు. లెక్స్ ఫ్రిడ్‌మాన్ పాడ్‌కాస్ట్.. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలు, ఏఐ ద్వారా దేశ పురోగతి వంటి విషయాలను కూడా కవర్ చేసింది. కాగా లెక్స్ ఫ్రిడ్‌మాన్ మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (%వీ×%)లో పరిశోధనా శాస్త్రవేత్త. ఆయన యూట్యూబ్ ఛానెల్‌కి 4.8 మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. 82 కోట్లకుపైగా వీక్షణలు ఉన్నాయి. 'ది లెక్స్ ఫ్రిడ్‌మాన్ పాడ్‌కాస్ట్' పేరిట అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా సీఈఓ ఎలోన్ మస్క్, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్, ఫేస్‌బుక్ సహ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్, ఉక్రెనియన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ వంటి ప్రముఖ వ్యక్తులను ఇప్పటి వరకు ఫ్రిడ్‌మాన్ ఇంటర్వ్యూ చేశారు

**లెక్స్ ఫ్రిడ్‌మన్‌తో ప్రధాని మోదీ పాడ్‌కాస్ట్.. తన జీవితంలో ఆర్ఎస్ఎస్ పాత్రపై..**

కంప్యూటర్ సైంటిస్ట్ లెక్స్ ఫ్రిడ్‌మన్‌తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా సంభాషించారు. ఇద్దరి మధ్య మూడు గంటల పాటు పాడ్‌కాస్ట్ సాగింది. ఫ్రిడ్‌మన్‌తో జరిగిన ఈ పాడ్‌కాస్ట్‌లో తన చిన్ననాటి జ్ఞాపకాలు, హిమాలయాల్లో గడిపిన కాలం, ప్రజా జీవితంలో తన ప్రస్థానం గురించి వివరించారు ప్రధాని మోదీ. అలాగే ఈ పాడ్‌కాస్ట్‌లోని ప్రధాని మోదీ తన జీవితంపై స్వామి వివేకానంద ప్రభావం ఎంతవరకు ఉందో చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'నా బాల్యంలో తరచుగా గ్రామంలోని గ్రంథాలయానికి వెళ్లేవాడిని, అక్కడ స్వామి వివేకానంద గురించి పుస్తకాలు ఎన్నో చదివాను. ఆయన బోధనలు, స్పీచ్‌లు నా జీవితంపై తీవ్ర ప్రభావాన్ని చూపించాయి' అని ప్రధాని మోదీ అన్నారు. స్వామి వివేకానంద దృష్టిలో నిజమైన సంతృప్తి అంటే వ్యక్తిగత విజయాల నుంచి రాదు.. ఇతరులకు నిస్వార్థ సేవ చేయడం ద్వారానే లభిస్తుందని తెలుసుకున్నట్టు ఆయన చెప్పారు. అంతేకాకుండా స్వామి వివేకానంద జీవితంలో జరిగిన ఓ కథ గురించి వివరించారు ప్రధానమంత్రి మోదీ. తన తల్లి అనారోగ్యంతో ఉందని రామకృష్ణ పరమహంసకు చెబుతారు స్వామి వివేకానంద. అంతేకాకుండా తనకు సాయం చేయమని కోరుతారు. దీనికి రామకృష్ణ పరమహంస బదులిస్తూ.. దేవి కాళి వద్దకు వెళ్లి సహాయం అడగమని సలహా ఇచ్చారు. ప్రపంచానికి అన్నీ ఇచ్చిన దైవాన్ని.. తాను ఎలా సాయం అడగాలని అనుకుంటారు వివేకానంద. తద్వారా మానవాళికి సేవ చేయడం దైవభక్తికి అత్యున్నత రూపం అని గ్రహించారు వివేకానంద.

**తన జీవితంలో ఆర్ఎస్ఎస్ పాత్ర..**

ఆర్ఎస్ఎస్.. తన జీవితంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. వారితో తనకున్న భాగస్వామ్యం అద్భుతమైనదిగా అభివర్ణించారు. ఆ సంస్థతో తనకున్న లోతైన సంబంధాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిబింబించారు. ఆర్ఎస్ఎస్ నుంచి తన జీవిత పరమార్థం, నిస్వార్థ సేవా విలువలను పొందడం తన అదృష్టమని ప్రధాని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ ఇంతలా అభివృద్ధి చెందటాన్ని ఆయన ప్రశంసించారు. దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ పెద్ద ఎత్తున విద్య, ఆరోగ్య సంరక్షణ సేవలను ఎలా అందిస్తోందో ప్రధానమంత్రి హైలైట్ చేశారు. వామపక్ష కార్మిక సంఘాలు, ఆర్ఎస్ఎస్ అనుబంధ కార్మిక సంఘాల మధ్య వ్యత్యాసాన్ని ఆయన ఎత్తి చూపారు.

## పుట్టిన ఏడాదికే తల్లి వెంటే జైలుకు పసిబిడ్డ.. పాపం ఈ చిన్నారికి ఎంత కష్టమొచ్చిందో



**బెంగళూరు :** ప్రసవించిన 14రోజులకే అనివార్య కారణాలతో రూ.60వేలకు విక్రయమైన ఏడాది వయస్సున్న పసిబిడ్డ ప్రస్తుతం తల్లితో పాటు జైలు చేరిన విషాదం ఘటన కర్ణాటకలో చోటు చేసుకుంది. బళ్లారి గౌతం నగర్ నివాసి యల్లమ్మ గతేడాది ఫిబ్రవరిలో బీఎంసీఆర్‌సీలో పసిబిడ్డకు జన్మనిచ్చింది. ఈమె భర్త చనిపోయాడు. తనకు ఆ బిడ్డ వద్దని రూపనగుడి రోడ్డు నివాసి నవీన్ కుమార్‌కు రూ.60వేలకు విక్రయించింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బాలలరక్షణ శాఖ సహాయ వాణికి గత ఆగస్ట్ 5న సమాచారం రావడంతో వారు బళ్లారి గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు జరిపి పసిబిడ్డను ఆంధ్రప్రదేశ్‌లోని ఆలూరు నుంచి తీసుకొచ్చారు. బిడ్డను కొనుగోలు చేసిన నవీన్ కుమార్, విక్రయించిన బిడ్డ తల్లి యల్లమ్మను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆ బిడ్డను బళ్లారి జైల్లో ఉన్న సొంత తల్లి వద్దకే చేర్చారు. ఈ కేసులో విక్రయించిన,కొనుగోలు చేసిన వారికి 10ఏళ్ల శిక్ష ఉంటుంది. కోర్టులో నేరం రుజువైతే తల్లితో పాటు బిడ్డ కూడా శిక్ష అనుభవించాలా? లేక బాలల రక్షణ శాఖలోని అమ్మఒడి ఆశ్రమంలో ఉంటుందా? అనే సందేహం తలెత్తుతోంది. కాగా, తల్లి వద్దు అనుకున్న బిడ్డను సంతానం లేని దంపతులు గత ఏడాది నుంచి పెంచి పోషించి తల్లి ప్రేమకు నోచుకునేలా చేసిన ఆ తల్లిదండ్రులకే దత్తత ఇస్తే బాగుంటుందని సమాజ శ్రేయోభిలాషులు అభిప్రాయపడ్డారు.

## మిజోరం వండర్ కిడ్‌కి అమిత్ షా స్పెషల్ గిఫ్ట్




**మిజోరాం:** ఈశాన్య రాష్ట్రాల్లో పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా.. ఓ చిన్నారికి గిటార్‌ను బహుమతిగా ఇచ్చారు. శనివారం మిజోరాంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సమయంలో ఏడేళ్ల చిన్నారి ఎస్తేర్ లాల్దుహమ్మి హనామ్టే వందేమాతరాన్ని పాడింది. ఆ చిన్నారిని అభినందిస్తూ గిటార్‌ను బహుమతిగా ఇచ్చారు. ఆ చిన్నారిని "వండర్ కిడ్"గా అభివర్ణించిన అమిత్ షా.. భారత్‌పై ప్రేమ మనల్ని ఏకం చేసిందన్నారు. "చిన్నారి ఎస్తేర్ వందేమాతరాన్ని పాడి నా హృదయాన్ని కదిలించింది.. ఏడేళ్ల చిన్నారికి దేశంపై ఉన్న ప్రేమ తన పాటలో కనిపించింది' అంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఆ చిన్నారి పాట వీడియోను కూడా ఆయన పంచుకున్నారు. కాగా, 2020లో 'మా తుజే సలామ్' పాట వీడియోతో అందరి దృష్టిని ఆకర్షించిన ఎస్తేర్.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆమె అనేక అవార్డులను కూడా అందుకుంది.

## లక్కీ భాస్కర్ స్ఫూర్తితో భారీ మోసం.. కానీ చివరకు..



సత్యదేవ్ హీరోగా నటించిన జీబ్రా సినిమాలో హీరో, హీరోయిన్, హీరో ఫ్రెండ్ ముగ్గురు కలిసి కస్టమర్ల బ్యాంకు ఖాతాల్లోంచి తెలివిగా డబ్బు కొట్టేస్తారు. దొరికిపోయే అవకాశం ఉండటంతో ఆ డబ్బుని మళ్లీ కస్టమర్ల ఖాతాల్లోకి పంపించేస్తారు. నేరం బయటపడకుండా తప్పించుకుంటారు. లక్కీ బాస్కర్ సినిమాలో హీరో బ్యాంకులోంచి డబ్బులు కొట్టేసి, అక్రమ వ్యాపారాలు చేస్తుంటాడు. సమయానికి డబ్బుల్ని మళ్లీ బ్యాంకులో జమ చేస్తుంటాడు. సినిమా చివరి వరకు పోలీసులకు దొరకడు. అయితే, నిజ జీవితంలో మాత్రం ఓ బ్యాంకు ఉద్యోగి నేరం చేసి, పోలీసులకు పట్టుబడిపోయింది. ఓ ప్రముఖ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆమె ఓ వృద్ధ జంటను మోసం చేసింది. వారి దగ్గరినుంచి పక్కా ప్లాన్ ప్రకారం లక్షల రూపాయల డబ్బులు కొట్టేసింది. తర్వాత పాపం పండి దొరికిపోయింది. ఉద్యోగం పోవటమే కాదు.. జైలు పాలయ్యే పరిస్థితి వచ్చింది.

**పక్కా ప్లాన్‌తో మోసం..**

మేఘన అనే మహిళ బెంగళూరులోని ఓ ప్రముఖ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తోంది. గిరినగర్‌లో ఆ బ్యాంకు ఉంది. అదే ప్రాంతానికి చెందిన వృద్ధ జంటకు ఆ బ్యాంకులో జాయింట్ అకౌంట్‌తో పాటు, ఎఫ్‌డీ కూడా ఉంది. బ్యాంకు ఖాతా లావాదేవీలకు సంబంధించి మేఘన వృద్ధురాలికి సాయం చేస్తూ ఉండేది. ఆ వృద్ధురాలు తన కుటుంబానికి సంబంధించిన ప్రతీ విషయాన్ని మేఘనకు చెబుతూ ఉండేది. చామరాజపేట్‌లోని తమ ఇళ్లు అమ్మబోతున్నట్లు, పెద్ద మొత్తంలో డబ్బు రాబోతున్నట్లు ఆ వృద్ధురాలు చెప్పింది. కొద్దిరోజుల తర్వాత వృద్ధురాలి బ్యాంకు అకౌంట్‌లో కోటి రూపాయలు డిపాజిట్ అయింది. ఆ డబ్బుపై మేఘన కన్నుపడింది. భర్త, స్నేహితులతో కలిసి ఆ డబ్బులో కొంత భాగం కొట్టేయాలని ప్లాన్ చేసింది. ఆ వృద్ధురాలు బ్యాంకుకు వెళ్లినపుడు.. బాండ్స్ ఎక్స్‌పేర్ అయిపోయాయని మేఘన చెప్పింది. కొత్త బాండ్లు కొనడానికి కొన్ని డాక్యుమెంట్లు కావాలని అంది. మరుసటి రోజు వృద్ధురాలి ఇంటికి వెళ్లి వారి అకౌంట్‌లోని డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయానికి అవసరమైన అన్ని డాక్యుమెంట్లను తీసుకుంది. అవసరమైన చోట సంతకాలు పెట్టించుకుంది. ఆ తర్వాత 50 లక్షల రూపాయల్ని వేరే అకౌంట్‌కు పంపుకుంది. ఓ రోజు వృద్ధ దంపతులు అకౌంట్‌లో ఉన్న డబ్బులు చెక్ చేసుకున్నారు. 50 లక్షలు తక్కువగా ఉన్నాయి. ఆ డబ్బులు మొత్తం 13వ తేదీన వేరే అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ అయినట్లు తెలిసింది. దీంతో అనుమానం వచ్చిన వృద్ధురాలు బ్యాంకుకు వెళ్లింది. మేఘనను నిలదీసింది. 'మీరు చెప్పినట్లే డబ్బులు వేరే వాళ్లకు ట్రాన్స్‌ఫర్ చేశా'అంటూ బుకాయించింది. మోసపోయామని గుర్తించిన ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మేఘనను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. విలాసాలకు అలవాటు పడ్డ ఆమె ఇలా మోసానికి పాల్పడ్డట్టు తేలింది. లక్కీ బాస్కర్ సినిమా స్ఫూర్తితో డబ్బు కొట్టేసినట్లు మేఘన చెప్పింది. తనకు డబ్బు కొట్టేసే ఉద్దేశం లేదని,వ్యాపారంలో డబ్బులు పెట్టి, మళ్లీ తిరిగి ఇచ్చేదామనుకున్నానని చెప్పింది. పోలీసులు ఆ మొత్తం డబ్బును సీజ్ చేశారు.

# హైపర్‌లూప్ 'పాడ్'.. అరగంటలో 350 కిలోమీటర్ల ప్రయాణం

**చెన్నై:** భూమి మీద విమాన వేగంతో ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చే హైపర్‌లూప్ ప్రాజెక్టుపై కీలక ప్రకటన చేశారు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్. ఆసియాలో అతి పొడవైన హైపర్‌లూప్ ట్యూబ్ (410 మీ) త్వరలో అందుబాటులోకి రానుందన్నారు. ఇదే సమయంలో 'పాడ్'(రైలు బోగీ) నమూనాకు సంబంధించిన ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తాజాగా ఐఐటీ మద్రాస్‌లోని హైపర్‌లూప్ ట్రాప్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ సహాయంతో అభివృద్ధి చేస్తున్న హైపర్‌లూప్ ట్యూబ్ పరిశీలించారు. అనంతరం, ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'భారత్‌లో త్వరలోనే ప్రపంచంలోనే అతి పొడవైన హైపర్‌లూప్ ట్యూబ్ అవుతుంది. దీని పొడవు 410 మీటర్లు ఉంటుంది. రానున్న కాలంలో మరో 40 మీటర్లు పొడగిస్తాం. ఆసియాలోనే అతి పొడవైన హైపర్‌లూప్ ఇది. హైపర్‌లూప్ రవాణా కోసం స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి అభివృద్ధి చేశాం.




ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్న హైపర్‌లూప్ రవాణా సాంకేతికత ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షల్లో మంచి ఫలితాలను ఇచ్చింది. త్వరలోనే అందుబాటులోకి వస్తుందనుకుంటున్నాం' అని అన్నారు. మరోవైపు.. మంత్రి అశ్విని వైష్ణవ్ ట్విట్టర్ వేదికగా.. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వీడియోను విడుదల చేశారు. హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్‌ను రైల్వే మంత్రిత్వశాఖ తోడ్పాటుతో మద్రాస్ ఐఐటీ అభివృద్ధి చేసింది. ఈ తరహా రవాణా వ్యవస్థ సాకారమైతే 350 కిలోమీటర్ల దూరంలోని గమ్యస్థానాన్ని అరగంటలోపే చేరుకోవచ్చు.

హైపర్‌లూప్‌ను ఐదో రవాణా విధానంగా అభివర్ణిస్తారు. హైపర్‌లూప్ టెక్నాలజీలో హైపర్‌లూప్ అనేది ఓ ప్రత్యేక నిర్మాణం. బాహ్యంగా అంటే రైలు మార్గంపై గానీ.. రైలుకు వెలుపల గానీ ఎటువంటి గాలి అసలుండదు. ఈ హైపర్ లూప్ వాక్యూం రూపంలో ఉన్న గొట్టాలలో ప్రయాణిస్తుంది. దీని కారణంగా దాని మీద ఏరోడైనమిక్ ప్రభావం ఉండదు. అంటే ఏ విధమైన బాహ్యాపరమైన ఒత్తిడి రైలుపై గానీ.. దాని వేగంపై గానీ ప్రభావం చూపే అవకాశం లేదు. ఈ కారణంగానే హైపర్ లూప్ టెక్నాలజీలో రైలు అత్యంత వేగంగా ప్రయాణిస్తుందనేది ఓ సిద్ధాంతం. వీటిలో రైలు బోగీలను పోలిన పాడ్‌లు ప్రయాణిస్తాయి. సాధారణంగా భూమిపై ప్రయాణించే వాహనాలకు గాలి అనేది పెద్దగా ఆటంకం. దానివల్ల అవి ఒక పరిమితికి మించిన వేగంతో రోడ్డుపై వెళ్లడం సాధ్యంకాదు. కానీ గాలి పీడనం బాగా తక్కువగా ఉండే హైపర్ ల్యూబ్ ట్యూబ్‌లోకి బోగీని ప్రవేశపెడితే, దాని వేగంగా వెళ్లొచ్చు. గంటకు వెయ్యి కిలోమీటర్ల వేగాన్ని ఇవి అందుకునే వీలుందని చెబుతున్నారు.

## లీలావతి ఎవరు?

## ఆమె పేరుతో ఉన్న ఆస్పత్రి ఎందుకు చిక్కుల్లో పడింది?

**ముంబై:** మహానగరం ముంబైలోని సుప్రసిద్ధ లీలావతి హాస్పిటల్ గురించి ఎప్పుడో ఒకప్పుడు వినేవుంటారు. ముంబైలోని ప్రముఖులైవరైనా అనారోగ్యానికి గురైనప్పుడు లీలావతి ఆస్పత్రిలో చేరారనే వార్తలను మనం అప్పుడప్పుడూ వినేవుంటాం. ఇటీవల బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ కత్తిపోట్లకు గురైనప్పుడు, ఆయనను చికిత్స కోసం లీలావతి ఆస్పత్రిలోనే చేర్చారు. ఇప్పుడు ఈ ఆస్పత్రి మరోసారి వార్తల్లో నిలిచింది. దీనిని నడుపుతున్న ఛారిటబుల్ ట్రస్ట్ అవినీతికి పాల్పడిందనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ ఛారిటబుల్ ట్రస్ట్ ఇటీవల.. ఇదే ట్రస్ట్‌కు చెందిన మాజీలు, సంబంధిత వ్యక్తులు రూ. 1,500 కోట్లకు పైగా నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించింది. ఈ ఉదంతంలో లీలావతి కీర్తిలాల్ మెహతా మెడికల్ ట్రస్ట్ (ఎల్‌కేఎంఎంటీ)తో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)లు వేర్వేరుగా బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాయి. ప్రముఖ వజ్రాల వ్యాపారవేత్త కీర్తిలాల్ మెహతా తన భార్య లీలావతి మెహతా పేరు మీద ఈ ఆసుపత్రిని నిర్మించారు. ఇందుకోసం ఆయన లీలావతి కీర్తిలాల్ మెహతా మెడికల్ ట్రస్ట్‌ను నెలకొల్పారు. లీలావతి ఆస్పత్రికి 1997లో పునాది వేశారు.




ముంబైలో మెరుగైన ఆరోగ్య సేవలను అందించడమే లక్ష్యంగా ఈ ఆస్పత్రి ఏర్పాటయ్యింది. దీనిలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన యంత్రాలు, శిక్షణ పొందిన సిబ్బంది ఉన్నారు. కీర్తిలాల్ మెహతా 2002లో అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయన సోదరుడు విజయ్ మెహతా ట్రస్ట్ పగ్గాలు చేపట్టారు. 2006లో విజయ్ మెహతా తన కొడుకు, మేనల్లుళ్లను అక్రమంగా ట్రస్టీలుగా చేసి, కిషోర్ మెహతాను శాశ్వత ట్రస్టీ పదవి నుంచి తొలగించారనే ఆరోపణలు వినిపించాయి. అయితే 2016లో కిషోర్ మెహతా తిరిగి ట్రస్టీ అయ్యారు. ఆయన ఈ బాధ్యతలను ఎనిమిది సంవత్సరాలు పాటు నిర్వహించారు. 2024లో కిషోర్ మెహతా మరణానంతరం అతని కుమారుడు ప్రశాంత్ మెహతా శాశ్వత ట్రస్టీగా మారి, ఆసుపత్రి ఆర్థిక రికార్డులను ఆడిట్ చేయించారు. ఈ నేపథ్యంలో పలు అక్రమాలు వెలుగు చూశాయి. ఇప్పుడు దీనిపై దర్యాప్తు జరుగుతోంది.

# అమరావతిలో 58 అడుగల పొట్టి శ్రీరాములు విగ్రహం

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు త్యాగఫలమే భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది. జనం కోసం, తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు బతికారు. భూమిపై ఎంతోమంది పుడతారు కానీ కొందరే చరిత్రలో నిలిచిపోతారు. తెలుగువారి చరిత్ర ఉన్నంత వరకు పొట్టి శ్రీరాములు గుర్తుంటారు. ఆయన చేసిన త్యాగ ఫలితమే భాషా ప్రాయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది. బ్రిటిష్ వారు ప్రజలను ఇబ్బందులు పెట్టి, ఇక్కడి సంపదనంతా వారి దేశానికి తరలించుకుపోయారు. బ్రిటిష్ వారు పాలనా సౌలభ్యం కోసం కొన్ని ప్రెసిడెన్సీలను ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్యం వచ్చాక ప్రజల్లో ప్రగాఢమైన ఆత్మాభిమానం వచ్చింది. పొట్టి శ్రీరాములు1901 మార్చి 16న మద్రాసులో పుట్టారు. పుట్టింది మద్రాసులోనైనా వారి కుటుంబం మొదట నెల్లూరులోనే ఉంది. ఏ భాష మాట్లాడేవారిని ఆ భాష వారే పాలించుకునే అవకాశం రావాలని పొట్టి శ్రీరాములు కోరుకున్నారు. తెలుగు భాష మాట్లాడేవారికి ప్రత్యేకంగా ఒక రాష్ట్రం కావాలని పోరాడి ఆత్మార్పణ చేశారు. ఆయన పోరాటం చేసే సమయంలో ప్రజలు పెద్దగా ముందుకురాలేదు. ఆ సమయంలో కేంద్రం కూడా దిగిరాలేదు. అయినా 58 రోజుల పాటు కఠోర దీక్షచేసి 1952 డిసెంబర్ 15న ఆత్మబలిదానం చేశారు. పొట్టిశ్రీరాములు చనిపోయిన తర్వాత ప్రజల్లో ఆగ్రహావేశాలు రేకెత్తాయి. దీంతో ప్రత్యేక రాష్ట్రం ఇస్తున్నామని 1952 డిసెంబర్ 19న పార్లమెంట్‌లో నెహ్రూ ప్రకటించారు. 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయనున్నట్లు ఆ ఏడాది మార్చి 25న నాటి ప్రధాని నెహ్రూ ప్రకటించారు. అక్టోబర్ 1న ఆంధ్రరాష్ట్రం స్వపరిపాలనలోకి వచ్చింది. తర్వాత తెలంగాణలో కలిసిపోవడం, మళ్లీ 2014లో రెండు రాష్ట్రాలుగా విడిపోడం జరిగిపోయింది. అందుకే ఆయన ఆత్మబలిదానంను డిసెంబర్ 15ను ఘనంగా నిర్వహించాం.' అని సీఎం అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగంతో ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్‌ను 2047 నాటికి నెంబర్ వన్ గా మార్చాలని పనిచేస్తున్నాం. ఆయన పేరుతో మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన అభిమానులు, సమాజం ముందుకొచ్చి త్యాగాలను గుర్తు చేసేలా ట్రస్ట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ముందుకొచ్చిన వారిని అభినందిస్తున్నా. ప్రజలు చేసేది స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. వ్యక్తుల త్యాగాలు ఒకట్రెండు రోజులు గుర్తుంచుకోవడం కాదు... చరిత్ర ఉన్నంత వరకు గుర్తుంచుకుని భావితరాలకు వారి స్ఫూర్తిని అందించాలి. తెలుగుజాతి కోసం ఏ విధంగా ఆత్మబలిదానం చేశారో చరిత్ర తెలియని వారికి వివరించాలి. పొట్టి శ్రీరాములు పేరును నెల్లూరు జిల్లాకు పెట్టింది మేమే. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఊపిరి పోసుకున్న అమరావతి..

-మొదటిపేజీ తరువాయి

త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. జగన్ రెడ్డి హయాంలో వైసీపీ ప్రభుత్వం దీన్ని నిలిపివేసింది. రివర్స్ టెండరింగ్ పేరుతో ఐదేళ్లు కాలయాపన చేసింది. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అయినా.. గాలికి వదిలేసింది. ఫలితంగా అందులో ఫ్లాటులు కొన్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వ రాకతో ప్రాజెక్టుకు ఊపిరి మొదలైంది. ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఎన్‌సీసీ ఈ ప్రాజెక్ట్ 930 కోట్లతో దక్కించుకుంది.

**వైసీపీ నిర్లక్ష్యంతో పెరిగిన వ్యయం..**

జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వ్యయం అమాంతం పెరిగింది. నిర్మాణ ప్రదేశంలో చేరిన నీటిని తోడివేసే కార్యక్రమం జరుగుతోంది. పది రోజుల్లో ఇది పూర్తవుతుందని భావిస్తున్నారు. ఒప్పందం ప్రకారం అన్ని రకాల సదుపాయాలను కల్పించి, డిసెంబర్ 2021 నాటికే స్వాధీనం చేయాల్సి ఉంది. జగన్ రెడ్డి ప్రభుత్వం రాగానే గుత్త సంస్థతో ఒప్పందం రద్దయింది. 654.44 కోట్లతో సీఆర్డీఏ మూడు సార్లు రివర్స్ టెండరింగ్‌కు వెళ్లింది. అయినప్పటికి గుత్తేదారులు ఆసక్తి చూపించలేదు. జాప్యానికి గాను పరిహారాన్ని వడ్డీతో సహా చెల్లించాలని పలువురు కొనుగోలు దారులు పోరాటానికి దిగారు. ప్రాజెక్టు పూర్తయ్యే కాలం వరకు దీన్ని వర్తింపజేయాలని దాదా



# నవనగరాల నిర్మాణాల పూజకు మోడీ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఓవైపు పోలవరం, రెండోవైపు అమరావతిని పరుగులు పెట్టించే పనిలో ఉంది. కేంద్రంలోని ప్రభుత్వ సహకారంతో నిధులకు కొరత లేకుండా చూసుకుంటూ గతంలో చేసిన తప్పిదాలు జరగకుండా జాగ్రత్తపడుతోంది. ఇప్పటికే ఫైనలైజ్ అయిన నిర్మాణాలు పూర్తి చేసేందుకు సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేసింది కూటమి ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన వెంటనే అక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించింది. ఇప్పుడు వివిధ దశల్లో ఆగిపోయిన నిర్మాణాలూ పూర్తి చేసేందుకు టెండర్లు పిలిచింది. గతంలో వివిధ సంస్థలకు కేటాయించిన టెండర్లను రద్దు చేసి మళ్లీ టెండర్లు పిలించింది. వాటిని ఫైనలైజ్ చేసింది. అమరావతి నిర్మాణంలో భాగంగా సగంలో ఆగిపోయిన బిల్డింగ్స్‌ను పూర్తి చేస్తూనే కొత్త నిర్మాణ పనులు చేపట్టనుంది. అందులో భాగంగా నవ నగరాల శంకుస్థాపనకు ముహూర్తం ఖరారు చేయబోతోంది. దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించబోతోంది. ఆయన ఇచ్చే షెడ్యూల్ ఆధారంగా ముహూర్తం ఖరారు చేయనున్నారు. నవనగరాల శంకుస్థానకు ఏప్రిల్ 15 నుంచి 20 మధ్య ప్రధానమంత్రి రానున్నారు. ఇంకా షెడ్యూల్ ఫైనల్ కాలేదు. ఒకసారి పీఎవో నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటించనుంది. ఇప్పటికే ఈ విషయం గురించి చంద్రబాబు చూచాయిగా చెప్పారు. ఏపీలో కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి పునర్నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. క్యాపిటల్ సిటీలో నవ నగరాల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం త్వరలోనే జరగనుంది. అయితే ఈ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ చేతుల మీదుగా నిర్వహించాని ఏపీ సర్కార్ ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. అయితే ఇందులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ.. ఏప్రిల్ 15 నుంచి 20 తేదీల మధ్య అమరావతికి వచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మొదటిదశలో రాజధానిలో నిర్మాణాల కోసం, మౌలికి సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర సర్కార్ రూ.64,721 కోట్లు ఖర్చు చేయనుంది. ఇప్పటికే రూ.37,702 కోట్ల పనులకు టెండర్లు ఖరారు చేసింది. అయితే ఈ నిర్మాణ



పనులను మిషన్ మోడ్‌లో చేపట్టేలా ప్రణాళికలు రెడీ చేస్తోంది. మార్చి 17న రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది. అయితే ఈ సమావేశంలో వీటికి ఆమోదం లభించిన తర్వాత కాంట్రాక్ట్ ఏజెన్సీలకు అగ్రిమెంట్ లెటర్లు జారీ చేయనుంది. వర్క్ ఆర్డర్లు జారీ కాగానే ఏజెన్సీలు పనులు ప్రారంభించనున్నాయి. ఇదిలాఉండగా 2014లో చంద్రబాబు ఏపీకీ సీఎం అయినప్పుడు ఏపీ రాజధానిగా అమరావతిని నిర్ణయించిన సంగతి తెలిసిందే. కానీ వాటి పనులు మధ్యలోనే ఆగిపోయాయి. 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో అమరావతిలో పనులు ఆగిపోయాయి. అప్పటి సీఎం జగన్ మూడు రాజధానుల ప్రస్తావన తీసుకురావడంతో రాజధాని నిర్మాణానికి అడుగులు పడలేదు. చివరికి 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ రాజధానిగా అమరావతినే నిర్ణయించారు. దీంతో అక్కడ పనులు పునఃప్రారంభమయ్యాయి. అమరావతికి పునాది రాయి వేసింది మోదీ అని తర్వాత దశల్లో కూడా ఆయన సహకరం, ఆశీస్సులతోనే నిర్మాణాలు పూర్తి అవుతాయని అసెంబ్లీలోనే ప్రకటించారు. నిర్మాణ పనులకు సంబంధించిన కాంట్రాక్ట సంస్థలకు పనులు అప్పగించే ప్రక్రియకు ఆమోదం తెలపనున్నారు. అనంతరం టెండర్లు దక్కించుకున్న సంస్థలకు పనులు ఇస్తూ ఆదేశాలు జారీ చేస్తారు. వారికి లెటర్లు పంపిస్తారు. అనంతరం అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పన, ఇతర నిర్మాణ పనులు ఊపందుకోనున్నాయి.

## జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన'గా మార్చారు

-మొదటిపేజీ తరువాయి

జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన' పార్టీగా మార్చారని వ్యాఖ్యానించారు. "జనసేన... జనం కోసం పుట్టిన పార్టీ అని చెప్పి ఒక మతానికి అజెండాగా మార్చడం దారుణం. సర్వమత సమ్మేళనంగా విరాజిల్లుతున్న ఆంధ్ర రాష్ట్రంలో విభజించు పాలించు అన్నట్లుగా మీ వైఖరి ఉండటం విచారకరం. పార్టీ పెట్టి 11 ఏళ్లు పోరాడి, ఉప ముఖ్యమంత్రిగా భాద్యతలు చేపట్టి, మతం రంగు పూసుకుని, ఒకరి ప్రయోజనాలే లక్ష్యం అన్నట్లుగా మాట్లాడటాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున ఖండిస్తున్నాం. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలతో పుట్టిన పార్టీ అని చెప్పి, మత పిచ్చి బీజేపీ ఆశయాలను అలవరుచుకోవడం దురదృష్టకరం. ఉప ముఖ్యమంత్రి పవన్ ఇప్పటికైనా మేల్కొని, బీజేపీ మైకం నుంచి బయట పడాలి" అని షర్మిల హితవు పలికారు.

## ఏపీని ధ్వంసం చేశారు..
## జగన్‌పై మంత్రి రామానాయుడు ఫైర్



**పశ్చిమగోదావరి:** పాలకొల్లు నియోజకవర్గంలో మూడు గ్రామాల్లో రూ.4 కోట్లతో అభివృద్ధి పనులను ఆదివారం మంత్రి రామానాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఇరిగేషన్ అత్యవసర పనులకు సీఎం చంద్రబాబు రూ.380 కోట్లు నిధులు మంజూరు చేశారని మంత్రి రామానాయుడు అన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా కేంద్రప్రభుత్వ సహకారంతో రూ.95.44 లక్షల కుటుంబాలకు రక్షిత మంచినీరు అందించనున్నామని తెలిపారు. ఏపీని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధ్వంసం చేశారని విమర్శించారు. వైసీపీ హయాంలో రాజధాని అమరావతి, పోలవరానికి ఎంతో నష్టం కలిగిందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద విధ్వంసకారుడిగా చరిత్రలో జగన్ నిలిచిపోయారని మంత్రి రామానాయుడు ఆరోపించారు.

**కూటమి ప్రభుత్వంలో ఏపీ అభివృద్ధి: గండి బాబ్జి**

విశాఖపట్నం: కూటమి ప్రభుత్వంలో ఏపీ అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు, పెందుర్తి ఇన్‌చార్జ్ గండి బాబ్జి తెలిపారు. పెందుర్తి మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఇవాళ(ఆదివారం) గండి బాబ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా గండి బాబ్జి మాట్లాడారు. పెందుర్తి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని గండి బాబ్జి చెప్పారు. సీఎం చంద్రబాబు సుదీర్ఘమైన రాజకీయ జీవితం అందరికీ ఆదర్శమని గండి బాబ్జి చెప్పారు. టీడీపీ హయంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి జరిగిందని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి, ఐటీ అభివృద్ధికి చంద్రబాబే కారణమని ఉద్ఘాటించారు. ఇప్పుడు చంద్రబాబు హయాంలోనే నవ్య ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలోకి దూసుకు వెళ్తుందని గండి బాబ్జి అన్నారు. విశాఖపట్నానికి రైల్వే జోన్, మెట్రో రైల్ సాధించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని.. ఇంకా ఎన్నో ప్రాజెక్టులు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. వైసీపీ హయాం అంతా రాక్షస పాలనేనని..రాష్ట్రాన్ని జగన్ అప్పులపాలు చేశారని విమర్శించారు. జగన్ హయాంలో వ్యవస్థలన్నీ కుప్పకూలాయని మండిపడ్డారు. విజయ సాయి రెడ్డి లాంటి వ్యక్తులు జగన్ కోసం మాట్లాడుతున్నారని చెప్పారు. విజయ సాయిరెడ్డి నిజాలే మాట్లాడుతున్నారు..ఆయనలో పరివర్తన వచ్చిందని గండి బాబ్జి అన్నారు. ఈ నెలలోనే సబ్బవరం, పరవాడలో కూడా టీడీపీ కార్యాలయాలు ప్రారంభం కానున్నాయని గండి బాబ్జి అన్నారు. కూటమి ప్రభుత్వంలో విశాఖపట్నానికి ఐటీ కంపెనీలు, విశాఖ రైల్వే జోన్ వచ్చిందని తెలిపారు. మెట్రో రైల్ ప్రాజెక్ట్ కల సహకారం కానుందని చెప్పుకొచ్చారు. అనకాపల్లి జిల్లాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ రూ. 2 లక్షల కోట్లతో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. ఎంతోమంది పిల్లలు ఉంటే అంతమందికి మే నెల నుంచి తల్లికి వందనం ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని అన్నారు. పెందుర్తి నియోజకవర్గంలో కూటమి పార్టీల్లో కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ వాటిని త్వరలోనే పరిష్కరించుకుంటామని గండి బాబ్జి పేర్కొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం వారిని మోసం చేసింది..
## పెమ్మసాని ఫైర్



**గుంటూరు జిల్లా:** వైసీపీ ప్రభుత్వం పీవీకే నాయుడు మార్కెట్ నిర్మాణం చేస్తామని చెప్పి వ్యాపారులను మోసం చేసిందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆరోపణలు చేశారు. ఇవాళ(ఆదివారం) పీవీకే నాయుడు మార్కెట్‌ను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడారు. మార్కెట్లో వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను మంత్రి పెమ్మసాని తెలుసుకున్నారు. త్వరలో పీవీకే నాయుడు కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ నిర్మిస్తామని మాటిచ్చారు. కొత్తగా నిర్మించే మార్కెట్ కాంప్లెక్స్‌లో సుమారు 375 షాపులు తమకు కేటాయించాలని వ్యాపారులు కోరారు. క్రింది భాగంలోని రెండు అంతస్తులు తమకు కేటాయించాలని వ్యాపారులు మంత్రి పెమ్మసానిని కోరారు. తప్పనిసరిగా వారి సమస్యలను కార్పొరేషన్ అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

**యుద్ధ ప్రాతిపదికన మార్కెట్ పనులు: ఎమ్మెల్యే మాధవి**

గత 40 ఏళ్లుగా పీవీకే నాయుడు మార్కెట్‌లో వ్యాపారులు కూగాయల వ్యాపారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. ఈ మార్కెట్ పూర్తిగా దెబ్బతిని కూలే పరిస్థితిలో ఉందని చెప్పారు. నడిబొడ్డున ఉన్న ఈ మార్కెట్ కాంప్లెక్స్ నిర్మిస్తే నగరానికి తలమానికంగా ఉంటుందని అన్నారు. నగరంలో నాలుగు చోట్ల కూరగాయల వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపిస్తున్నామని తెలిపారు. నూతన మార్కెట్ బిల్డింగ్ నిర్మించేవరకు వారికి కేటాయించిన చోట్ల వ్యాపారం చేసుకోవచ్చని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన పీవీకే నాయుడు కూరగాయల మార్కెట్ నూతన కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నామని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు.

## పార్టీ కమిటీలను వెంటనే పూర్తి చేయాలి

-మొదటిపేజీ తరువాయి


స్పందన వచ్చిందని, పార్టీకి సంబంధించి రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం సమిష్టిగా పనిచేసి అన్ని కార్యక్రమాలను విజయవంతం చేశారని సజ్జల అభినందించారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అధినేత వైఎస్ జగన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారన్నారు.

# సంపాదకీయం

## ఆ దోస్తీ భారత్‌కు మేలు చేసేనా?

ప్రపంచ చరిత్రలో మొట్టమొదటి హక్కుల పత్రం మాగ్నాకార్టా అని విశ్వసిస్తారు. క్రీ.శ. 1215లో ఇంగ్లాండ్ రాజు దాన్ని అంగీకరించారు. ప్రపంచంలో మొట్టమొదటి పార్లమెంటుగా ఐస్‌లాండ్ దేశపు అల్థింగ్ అని భావిస్తారు. క్రీ.శ.1262లో ఈ తొలి పార్లమెంటు నేర్పాటు చేశారు. ప్రథమ ద్విసభీయ శాసన వ్యవస్థ చరిత్ర బ్రిటన్‌లో క్రీ.శ.1341లో ప్రారంభమయింది. ప్రథమ లిఖిత రాజ్యాంగం శాన్‌మరినో రిపబ్లిక్‌ది. క్రీ.శ.1600 సంవత్సరం నుంచి ఇది అమల్లో ఉంది. అధికారాల విభజనకు ప్రేరణ 'స్పిరిట్ ఆఫ్ లాస్'. ఫ్రెంచ్ తాత్వికుడు మోంటెస్క్యూ (1889%-%1775) రాసిన ఈ ఉద్గ్రంథం అమెరికా రాజ్యాంగ నిర్మాతలకు స్ఫూర్తినిచ్చింది. ఒక దేశ న్యాయ అధికారాలను మొట్టమొదట ఒక సుప్రీంకోర్టుకు అధీనం చేసిన దేశం అమెరికా. సెప్టెంబర్ 24, 1789న సమస్త న్యాయ అధికారాలను సుప్రీంకోర్టుకు అప్పగించారు. రాజ్యాంగబద్ధమైన చరిత్ర ఉన్నతమైన, ప్రశంసనీయమైన పాఠాలు అన్నీ అమెరికా రాజ్యాంగంలో నిర్దిష్టంగా పొందుపరిచారు. భారత రాజ్యాంగ నిర్మాతలతో సహా అనేక దేశాలలో అమెరికా రాజ్యాంగాన్ని అనుకరించారు. యుద్ధాలు, పేదరికం, వ్యాధుల ముప్పుకు ఆస్కారం లేని కొత్త ప్రపంచ వ్యవస్థను నిర్మించేందుకు అమెరికా నాయకత్వంలో స్వేచ్ఛాయుత, ప్రజాస్వామిక దేశాలు మానవాళికి వాగ్దానం చేశాయి. ఆ లక్ష్య పరిపూర్తిలో అవి చాలవరకు సఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో గత మూడు సంవత్సరాలలో, ముఖ్యంగా జనవరి 20, 2025 నుంచి సంభవించిన, సంభవిస్తున్న పరిణామాలు ప్రపంచ ప్రజలను దిగ్భ్రాంతి పరిచాయి. భావావేశాలకు లోను చేస్తున్నాయి. సహేతుకమైన ప్రతిస్పందనలవి. ఎందుకంటే గత మూడేళ్ల పరిణామాలు ప్రపంచానికి ఎనలేని ముప్పు కలిగించేవిగా ఉన్నాయి. స్వార్థపరత్వం రాజ్యమేలే, నిరంకుశాధికార వ్యవస్థలు ప్రబలిపోయేందుకు ఆ పరిణామాలు దోహదం చేసేవిగా ఉన్నాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్ష పదవి మహా శక్తిమంతమైనది. నిర్దిష్టమైన అధికారాలు, ప్రత్యేక అధికారాలతో పాటు అనిర్ణీత అధికారాలు కూడా ఆ పదవికి ఉన్నాయి. పైగా అమెరికా ప్రపంచ అగ్రగామి సంపన్న దేశం అనే వాస్తవం ఆ పదవికి మరింత ప్రాధాన్యాన్ని కల్పిస్తుంది. ఆ అధికారాలను ఉపయోగించుకుని 19వ శతాబ్దిలో అధ్యక్షుడు విలియం మెక్ కిల్లే అమెరికాను భౌగోళికంగా విస్తరింపచేశాడు. ప్యూరిటో రికో, గువామ్, ఫిలిప్పీన్స్, హవాయిలను అమెరికాకు అనుసంధించాడు. ఇరవయో శతాబ్దిలో ఉడ్రో విల్సన్, ఫ్రాంక్లిన్ డి రూజ్వెల్ట్ లు వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేశారు. తమ కార్యనిర్వాహక అధికారాలను ఉపయోగించి విదేశీయులను నిర్బంధంలోకి తీసుకున్నారు. అలా అరెస్ట్ చేసిన వారిని బలవంతంగా స్వదేశాలకు పంపించివేశారు. రాజకీయ అసమ్మతివాదులను సైతం తీవ్రంగా అణచివేశారు. 21వ శతాబ్దిలో బరాక్ ఒబామా అమెరికా కాంగ్రెస్ అనుమతి లేకుండానే లిబియాలో యుద్ధాన్ని ప్రారంభించాడు. యుద్ధ అధికారాల చట్టం%-%1973 కింద ఆయన స్వతంత్ర నిర్ణయం తీసుకున్నాడు ఇతర అధ్యక్షులు సైతం తమ పదవీ అధికారాల పరిమితులను తమ స్వతంత్ర నిర్ణయాలతో పరీక్షించారు. రాజ్యాంగ విరుద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం, చర్యలు చేపడుతూనే కాంగ్రెస్ అభిశంసన నుంచి తప్పించుకోగలిగారు. అమెరికా అధ్యక్ష పదవి అధికారాలను మరే అధ్యక్షుడు కంటే ఎక్కువగా ఉపయోగించుకున్నది 47వ అధ్యక్షుడు డోనాల్డ్ జె ట్రంప్. గత ఎనిమిది దశాబ్దాలలో అమెరికా ఎన్నిమార్లు తన మామూలు విధానాలకు భిన్నంగా వ్యవహరించినప్పటికీ, ఎన్నిసార్లు దుస్సాహసాలకు పాల్పడినప్పటికీ స్వేచ్ఛాయుత, ప్రజాస్వామిక దేశాల నాయకుడుగా గౌరవాదరాలు పొందింది. సకల దేశాల ప్రజలు, ప్రభుత్వాలు ప్రపంచ వ్యవహారాలలో అమెరికా అధ్యక్షుడి మాటను, ఆమోదించినా, ఆమోదించకపోయినా, ప్రాధాన్యమిచ్చారు. ప్రపంచ వ్యవస్థ భద్రతకు హామీపడ్డ దేశం అమెరికా. ప్రపంచ శాంతి సంరక్షణకు, విద్యావ్యాసంగాల వికాసానికి, ఆరోగ్య భద్రతకు, మానవ హక్కుల పరిరక్షణకు అమెరికా ప్రభుత్వం ఎన్నో అంతర్జాతీయ సంస్థలను నెలకొల్పి, నిర్వహించింది. అయితే డోనాల్డ్ ట్రంప్ మళ్లీ అధికారానికి వచ్చిన రెండు నెలల లోగానే అమెరికా ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలిగిందిబీ ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సమితికి, యునైటెడ్ నేషన్స్ రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీకి నిధులు నిలిపివేస్తామని, అసలు ఆ సంస్థ నుంచి ఉపసంహరించుకుంటామని అమెరికా బెదిరిస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు ఇప్పటికే యుఎస్ ఎయిడ్‌ను మూసివేశారు. ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సహాయ కార్యక్రమాల అమలు పూర్తిగా నిలిచి పోయింది. అలాగే నాటో నుంచి కూడా వైదొలుగుతామని, యూరోపియన్ మిత్ర దేశాలకు గతంలో వలే ఎటువంటి సహాయ సహకారాలు అందించే ప్రసక్తి లేదని ట్రంప్ మహాశయుడే స్వయంగా ప్రకటించాడు. డోనాల్డ్ ట్రంప్ విచిత్రమైన వ్యక్తి. స్నేహితుడు శత్రువు అయిపోయాడు (ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ), శత్రువు మిత్రుడు కావచ్చు (రష్యా అధ్యక్షుడు పుతిన్). పొరుగు దేశం సువిశాల కెనడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా ఉండాలని ఆయన ప్రగాఢంగా అభిలషిస్తున్నాడు. అమెరికాలో చేరమని గ్రీన్ ల్యాండ్‌కు బహిరంగంగా ఆహ్వానం పలికాడు. అంతటితో ఆగకుండా ఏదో ఒక విధంగా గ్రీన్ ల్యాండ్‌ను తమ దేశంలో కలుపుకుంటామని' నర్మగర్భితమైన హెచ్చరికను ట్రంప్ జారీ చేశాడు. డోనాల్డ్ ట్రంప్‌కు అమెరికా ప్రయోజనాలే ముఖ్యం. శత్రువు (చైనా), మిత్రుడు (భారత్) మధ్య ఎటువంటి భేదాన్ని చూపరు. 'నేను నా జీవితమంతా ఎన్నో ఒప్పందాలు చేసుకున్నాను' అని ఆయన ఘనంగా చెప్పుకున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడిని చర్చలకు ఆహ్వానించి, అవమానపరిచి, పంపించివేసిన ట్రంప్ 'ఒప్పందానికి సిద్ధమయినప్పుడే మళ్లీ వైట్‌హౌజ్‌కు రండి' అని జెలెన్ స్కీని ఆహ్వానించాడు బహుశా, ఉక్రెయిన్‌లో లభించే అరుదైన ఖనిజ సంపద విషయమై ఒప్పందం కుదుర్చుకునేందుకు కాబోలు! రష్యాతో యుద్ధంలో సహాయపడుతున్నందుకు ఉక్రెయిన్ తన ఖనిజ సంపదను అమెరికాకు ఇవ్వాలన్నది ట్రంప్ వాదన మరి. రాజనీతిజ్ఞతను వ్యాపార లావాదేవీగా మార్చి వేసిన ఘనత ట్రంప్‌దే అనడంలో సందేహం లేదు. అత్యంత శక్తిమంతమైన పదవిలో ఉన్న ఇటువంటి వ్యక్తితో ప్రపంచం ఏమవనున్నది? ట్రంప్ విధానాల పర్యవసానాలు మన దేశం విషయంలో ఎలా ఉంటాయి? ప్రపంచ స్థాయిలో చూస్తే నిరంకుశ పాలకులు అయిన ట్రంప్, పుతిన్, క్సి జిన్‌పింగ్‌లు తమ ప్రయోజనాలకు ఏకమయ్యే అవకాశమున్నది. వారు తాము కోరుకుంటున్న ఇరుగు పొరుగు దేశాలను స్వాధీనం చేసుకునేందుకు తప్పక ప్రయత్నిస్తారు. ట్రంప్ ఇప్పటికే పనామా కాలువ, కెనడా, గ్రీన్‌ల్యాండ్, గాజాపై కన్ను వేశారుబీ ఇప్పటికే క్రిమియా, అబ్కాజియా, దక్షిణ ఒస్సెటియాను కలిపివేసుకున్న రష్యా ఉక్రెయిన్‌ను కైవశం చేసుకోవడానికే యుద్ధానికి దిగింది. బహుశా జార్జియాను కలిపివేసుకోవడానికి కూడా ప్రయత్నించవచ్చు. ఇక చైనా టిబెట్, హాంకాంగ్‌లను బలవంతంగా కలిపివేసుకుని ఇప్పుడు తైవాన్, భారత్‌లోని కొన్ని హిమాలయ ప్రాంతాలు, దక్షిణ చైనా సముద్రంలోని దీవులను కలిపివేసుకోవాలని ప్రగాఢంగా ఆకాంక్షిస్తోంది. దీన్ని ఆ దేశం ఏ మాత్రం దాచుకోవడం లేదు. అమెరికా, రష్యా, చైనాలు ప్రపంచాన్ని 'ప్రభావ ప్రాంతాలు'గా విభజించి తమ ప్రాబల్యంలో ఉన్న ప్రాంతాలలోని సహజవనరులను ఉపయోగించుకుని ఆర్థికంగా బలోపేతమవుతాయి. ఈ దృష్ట్యా భారత్, చైనా దాడికి గురయ్యే అవకాశమున్నది. అరుణాచల్ ప్రదేశ్, ఇతర హిమాలయ ప్రాంతాలను చైనా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తే అమెరికా గానీ, రష్యా గానీ మనకు ఎటువంటి సహాయ సహకారాలు అందించవు. అమెరికా నుంచి మన దేశం మరింత ఎక్కువగా సైనిక సామగ్రిని కొనుగోలు చేసుకోవల్సిన అనివార్యత ఏర్పడుతుంది. అలాగే అమెరికా నుంచి మరిన్ని వస్తూత్పత్తులను స్వల్ప సుంకాలతో దిగుమతి చేసుకోవడానికి అంగీకరించవలసివస్తుంది. అమెరికా, రష్యాల సామరస్యం నెలకొంటే రష్యన్ చమురు సంపద మనకు చౌక ధరలకు ఇంకెంత మాత్రం అందుబాటులో ఉండదు. బ్రిక్స్, క్వాడ్ కూటమి నుంచి మనకు పెద్దగా తోడ్పాటు లభించకపోవచ్చు. అమెరికా మద్దతుతో పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లు భారత్‌కు వ్యతిరేకంగా తమ ద్వైపాక్షిక సంబంధాలను పటిష్ఠం చేసుకుంటాయి. ట్రంప్ సుంకాల సమరాన్ని పూర్తి స్థాయిలో ప్రారంభిస్తే నియమబద్ధ ప్రపంచ వాణిజ్యం తలకిందులవుతుంది. భారత ఆర్థిక వ్యవస్థ ధ్వంసమవుతుంది. జర్మనీ, ఫ్రాన్స్‌లు ఇప్పటికే గ్రహించినట్టుగానే భారత్ కూడా తనను తానే కాపాడుకోవల్సి ఉంటుంది. డోనాల్డ్ ట్రంప్ స్నేహం (దోస్తీ) భారత్‌కు బహుదా ఉపకరిస్తుందని నరేంద్ర మోదీ భావిస్తున్నారేమో కానీ అందుకు ఏ మాత్రం ఆస్కారం లేదు. ట్రంప్ స్వార్థపరుడు, అహంభావి.

# భాషే కదా వ్యక్తిత్వ దర్పణం!



ప్రపంచంలో రకరకాల మనుషులుంటారన్నది అందరికీ అనుభవమే! అయితే, మామూలు వాళ్లను వదిలేస్తే, రెండు రకాల మనుషుల గురించి అందరూ మాట్లాడుకుంటారు. చాలా సంస్కారవంతులు, పూర్తిగా సంస్కారహీనులు. వీరిద్దరు కూడా పక్కవారిని ఎప్పటికప్పుడు ఆశ్చర్యానికి గురిచేస్తూనే ఉంటారు. మొదటిరకం మనుషులు తమ స్నేహశీలత్వంతో, తమ ఆహ్లాదకరమైన మాటలతో, ఇతరుల పట్ల ఉన్న ఆదరం, గౌరవం తమ ప్రవర్తనలో ప్రకటిస్తూ అందరికీ ఇష్టులవుతారు. ఇంక రెండోరకం మనుష్యులు తమ కరకు మాటలతో శత్రువుల్లాగా ప్రవర్తిస్తూ సామాన్యుడు కూడా అసహ్యించుకునే పరిస్థితి తెచ్చుకుంటారు. నిజానికి సామాన్యుల కంటే నాయకులనే వారికి ఉత్తమ వ్యక్తిత్వం ఉండాలి. అప్పుడే వారు ప్రజలను సరైన రీతిలో నడపగలుగుతారు. మరి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని సంపాదించిన వారు (అది ఎట్లా సంపాదించారో అందరికీ తెలియకపోవచ్చు) ఎలా ఉండాలి? ఎంత సంస్కారవంతమైన వ్యక్తిత్వం, శుద్ధమైన వాక్కు ఉండాలి? పక్కవారిని గౌరవించే అలవాటు లేకపోయినా, తను సంపాదించిన స్థాయినైనా గౌరవించాలి కదా! మరి అలా లేకపోతే ఆయనను ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలి? ఆ పదవికి కూడా కళంకం ఆపాదిస్తున్న ఆ ముఖ్యమంత్రిని ఇంకా భరించాలా? ఈ విషయం సామాన్య ప్రజలే కాక, ఆయన సహచరులు, వారికి ఈ పదవిని కట్టబెట్టిన పార్టీ పెద్దలు నిశితంగా ఆలోచించవలసిన సమయం వచ్చింది.

ఒక భాష అనేది దానిలోని సామెతలు, జాతీయాలను బట్టి గొప్పదని తెలుస్తుంది. మరి మన తెలుగులో ఈ పరిస్థితిని వర్ణించగలిగిన సామెతలున్నాయా చూద్దాం!

'కనకపు సింహాసనమున
శునకము గూర్చుండ బెట్టి శుభలగ్నమునం
దొనరగ బట్టము గట్టిన
వెనుకటి గుణ మేల మాను వినరా సుమతీ!'

దీని అర్థం ఇది. ఒక శుభ ముహూర్తాన కుక్కనొక దానిని తెచ్చి బంగారు సింహాసనం మీద కూర్చోబెట్టి, శాస్త్రోక్తంగా దానికి పట్టాభిషేకం చేసినా, దాని గుణాలు, ప్రవర్తన మారుతాయా? అలాగే ఒక నీచుడిని అందరూ గౌరవంగా చూసినా వాడు నీచ గుణాన్ని వదులుకుంటాడా? వదులుకోడు. ఎప్పటికీ అలాగే ఉంటాడు. ఇంకొక పద్యం కూడా బాగుటుంది.

"ఎలుకతోలు తెచ్చి ఏడాది ఉతికినా
నలుపు నలుపే కానీ తెలుపు కాదు,
కొయ్యబొమ్మదెచ్చి కొట్టినా బలుకునా?
విశ్వదాభిరామ వినురవేమ!"

దీని అర్థం చెప్పక్కరలేదు కదా! చాలా తేలిక పద్యం ఇది. ఇంకొకటి ఇప్పటి మనస్తత్వానికి సరిగ్గా సరిపోతుంది.

'తివిరి యిసుమున తైలంబు తీయవచ్చు,
దవిలి మృగతృష్ణలో నీరు ద్రావవచ్చు
తిరిగి కుందేటి కొమ్ము సాధించవచ్చు!
చేరి మూరు?ల మనసు రంజింపరాదు'
%-% భర్తృహరి.

చాలా ప్రయత్నం చేస్తే ఒక్కటి తప్ప కష్టమైనవేమైనా సాధించవచ్చు. ఇసుక నుంచి నూనె తియ్యొచ్చు, ఎండమావులలోని నీరు త్రాగవచ్చుబీ సృష్టిలో కుందేటికి కొమ్ములు లేకపోయినా, ఏ భగవంతుడికో తపస్సు చేసి అది కూడా సంపాదించవచ్చు. మస్తిష్కం నిండా మూర?త్వం మాత్రమే ఉన్నవాడిని ఎన్నటికీ ఒక్క అణు లేశం కూడా ఎవరూ మార్చలేరు, వాడు మారలేడు, మారడు. ఇది పై పద్యం అర్థం. ఇప్పుడు నిజ జీవితంలో మన రాష్ట్రంలో చూస్తున్న దృశ్యం వల్ల ఈ మహానుభావుల పద్యాలన్నీ గుర్తొస్తున్నాయి. ఎంత నిజాలు దాగున్నాయి ఈ పద్యాలలో! కేసీఆర్ 2024 డిసెంబర్‌లో ఎన్నికలలో గెలిచి ముఖ్యమంత్రైన వ్యక్తికి సమయమిచ్చి చూడాలని ఒక ఏడాది పాటు మౌనం పాటిస్తే, ఆ ఏడాది ప్రజలంతా ఒక్కొక్క నెలలో కొన్ని కొత్త తిట్లు, శాపనార్థాలు నేర్చుకోగలిగారు. మరి తెలుగులో ఇన్ని వాడేసిన వారికి ఒక్క సలహా ఇవ్వవచ్చు. భమిడిపాటి కామేశ్వరరావు అనే రచయిత 'సిమాలమ్మ' అనే కథలో (కథ పెద్దదే లెండి) తెలుగులో ఉన్న తిట్లన్నీ రాశారు. సిమాలమ్మ అన్న ఒక వృద్ధురాలు పొద్దున్నే బయల్దేరి ఊరంతా చుట్టివస్తూ ఒక్కొక్కళ్లని తిట్టే తిట్లన్ని ఉంటాయి అందులో. ముఖ్యమంత్రి కార్యాలయం వారు తమ నాయకుడికి కొత్త పదాలిచ్చి సహాయం చెయ్యాలనుకుంటే, బహుశా రాజమండ్రిలో గానీ, విజయవాడలో గానీ ఆ పుస్తకం దొరకవచ్చు. అది తెప్పిస్తే మిగతా నాలుగేండ్లు కూడా పాలన జోలికి పోకుండా మన ముఖ్యమంత్రికి కాలక్షేపమవుతుంది. ప్రజలందరూ ఒక్క విషయం గుర్తు పెట్టుకోవాలి. సృష్టికర్త జంతువులన్నింటికీ ఒక్కొక్క రకమైన ఆయుధాన్ని వాటి శరీరం మీదే అమర్చా డు. కానీ, మనిషికి ఆయన ఇచ్చిన వరం భాష. దానిని దుర్వినియోగం చేసినా, అనుచితంగా ఉపయోగించినా అది వాడిన వారి మీదికే ఆయుధమై తిరగబడుతుంది. శిశు పాలుడి వంద తిట్లు కృష్ణుడి చక్రంలో వెయ్యి ములుకులై శిశు పాలుడిని అం తం చేశాయి. త్రికరణ శుద్ధి-మనిషికి ఉండాల్సిన లక్షణం. దీనిలో మంచి ఆలోచన, ఆహ్లాదకరమైన భాష, ఆచరణాత్మక లక్షణం ఉండాలి.

# వెంటాడిన నేరం...!



ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో అరెస్టయి, ప్రత్యేక విమానంలో నెదర్లాండ్స్‌కు తరలిన ఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు రోడ్రిగో దుతర్తే శుక్రవారం హేగ్‌లోని అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు%-%ఐసిసి) ముందు హాజరైనారు. అలసిపోయి ఉంటారు, ప్రత్యక్షంగా రానక్కర లేదు అంటూ న్యాయమూర్తులు ఇచ్చిన మినహాయింపు మేరకు, సమీపంలో ఉన్న డిటెన్షన్ సెంటర్‌నుంచి ఆయన విడియోలింకు ద్వారా తొలిసారిగా విచారణకు హాజరైనారు. మాదకద్రవ్యాలమీద యుద్ధం పేరిట తన ఏలుబడిలో వేలాదిమందిని చంపిన నేరానికి ఐసిసి ఆయనను విచారిస్తోంది. దశాబ్దంన్నరకు పైగా ఐసిసి తనను వెంటాడుతున్న కాలంలో, అడపాదడపా ఆ న్యాయస్థానాన్ని అవమానిస్తూ, నన్ను నువ్వేం చేయలేవంటూ అసభ్యపదజాలంతో చేసిన వ్యాఖ్యలన్నీ ఈ సందర్భంగా ఆయనకు గుర్తుకొచ్చివుంటాయి. దేవుడు క్షమించడు, పాపులను శిక్షించేవరకూ విశ్రమించడు అని దుతర్తే హయాంలో ఆయన తుపాకీగుళ్ళకు బలైన వారి కుటుంబీకులు సంతోషిస్తున్నారు. ఒక వదరు,పొగరుబోతుకు తగినశాస్తి జరిగిందని అంటున్నారు. తన నేరాలూ ఘోరాల మీద ఆయనకు పశ్చాత్తాపమేమీ లేదు. మాదకద్రవ్యాల వ్యాపారాన్ని అణచివేయడం తప్పుకాదని వాదిస్తూ, ఆ ముసుగులో తాను నిబంధనలను ఉల్లంఘించిన నేరాన్ని కప్పిపుచ్చుకుంటున్నాడు. వీధులను శుభ్రం చేస్తున్నప్పుడు కొన్ని జీవులు సహజంగానే చస్తాయంటూ డ్రగ్స్‌తో సంబంధం ఉన్న నేరంమీద అమాయకులను సైతం కాల్చిపారేసిన గతాన్ని నిజం కాదంటున్నాడు. ఇప్పుడు ఆయన లాయర్ ఈ అరెస్టు అక్రమమంటున్నాడు కానీ, దేశ పాలకుడుగా తాను ఎంతటి అమానుషత్వానికైనా ఒడిగట్టవచ్చునని దుతర్తే స్వయంగా గతంలో పలుమార్లు చెప్పుకున్నాడు. 2016లో ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు కావడానికి ముందు, దావౌనగర మేయర్‌గా ఉన్నకాలంలో డెత్‌స్క్వాడ్‌లను రహస్యంగా నిర్వహించాడు. కేసులు, విచారణలు, ఆధారాలతో నిమిత్తం లేకుండా, ఈ ప్రైవేటు సైన్యమే నేరగాళ్ళకు మరణశిక్ష విధించేది. తన హయాంలో నేరాలు తగ్గుముఖం పట్టాయని ప్రజలకు చూపించి, దేశాన్ని ప్రక్షాళించడానికి తనలాంటి హీరో అవసరమని ప్రజలను నమ్మించి అధ్యక్షుడైనాడు. దేశం మొత్తం తన అధీనంలోకి రావడంతో ముసుగులు కూడా అవసరం లేకపోయింది. మరిన్ని డెత్‌స్క్వాడ్‌లు తయారైనాయి. పోలీసులకు సర్వాధికారాలు ఇచ్చి, ప్రాణానికి ఇంత అంటూ వెలగట్టడంతో వారు అడ్డూఆపూ లేకుండా రెచ్చిపోయారు. అనుమానితులను తిరగబడేట్టుగా చేసి కాల్చిపారేయమని తానే చెప్పానని ఒక దశలో దుతర్తే గొప్పలకు పోయాడు. ఆయన ఆధ్వర్యంలో సాగిన మాదకద్రవ్యాలమీద యుద్ధంలో కనీసం ముప్ఫైవేలమంది మరణించారని అంచనా. మానవహక్కుల ఉల్లంఘనలు, హత్యలపై ఐసిసి దర్యాప్తు ఆరంభించడంతో ఆయన 2019లో తన దేశాన్ని రోమ్ ఒప్పందంనుంచి బయటకు తెచ్చేశారు. ఐసిసికి విచారణార్హతలేదనో, పరిధి కాదనో ఆయన ప్రభుత్వం అడ్డుకుంటూ వచ్చింది. 2022 ఎన్నికల్లో కొత్తప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ మార్గాన్ని సుగమం చేయడంతో ఐసిసికి మళ్ళీ 2023జులైనుంచి దర్యాప్తు కొనసాగించే అవకాశం వచ్చింది. ఫిలిప్పీన్స్ అంతర్గత రాజకీయవైరాలు ఈ మాజీ అధ్యక్షుడి అరెస్టులో కీలకపాత్ర పోషించినమాట వాస్తవం. ప్రస్తుత అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్, దుతర్తే కుమార్తె సారా దుతర్తే కలసి 2022 ఎన్నికల్లో ఘనవిజయం సాధించి అధికారంలోకి వచ్చారు. ఇటీవల ఈ రెండు కుటుంబాల మధ్యా చెడింది. అధ్యక్షుడినే హత్యచేయించడానికి ప్రయత్నించారన్న ఆరోపణతో సహా పలు అభియోగాలతో ఉపాధ్యక్షురాలిని అభిశంసించే ప్రక్రియసాగుతోంది. యుద్ధాలు చేస్తున్న పుతిన్, నెతన్యాహూలమీద కూడా అరెస్టువారెంట్లు జారీ చేసినా, వారిని పట్టితేలేకపోయిన ఐసిసికి దుతర్తే రాక కాస్తంత ఉపశమనం. గాజాలో మానవహననానికి పాల్పడిన నెతన్యాహూమీద అరెస్టువారెంట్ జారీచేయించినందుకు ఐసిసి చీఫ్ ప్రాసిక్యూటర్ కరీంఖాన్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలురకాల ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. దుతర్తేమీద విచారణ ఎన్ని సంవత్సరాలు సాగుతుందో, ఆయనకు ఏ శిక్షపడుతుందో తెలియదు కానీ, ప్రజల ప్రాణాలంటే విలువలేని, మానవహక్కులమీద గౌరవం లేని పాలకులకు ఇది ఒక హెచ్చరిక. అధికారంలో ఉండగా తిరుగులేదని, ఎదురులేదని విర్రవీగుతూ, చట్టవ్యతిరేకంగా వ్యవహరించేవారికి గుణపాఠం.

## తెలుగు తొలి నిఘంటువు కర్త

ఆంధ్ర దీపిక పేరుతో మామిడి వెంకటార్యులు రాసిన నిఘంటువు తెలుగు భాషా చరిత్రలో ఒక నూతన ఒరవడికి నాంది పలికింది. 1806 మేలో పాశ్చాత్య పద్ధతిలో, ఆధునిక ప్రణాళికతో అకారాది క్రమంలో తొలి తెలుగు నిఘంటువును రాసిన ఘనత మామిడి వెంక య్యకే దక్కింది. ఆయన సంస్కృతంలో రచించిన శబ్దార్థ కల్ప తరువు మొదటగా అచ్చయిన సంస్కృత నిఘంటువు, ఆంధ్ర లక్షణం, పర్యాయ పదాల రత్న మాల, శకట రేఫ లక్షణం, విశేష శబ్ద చింతామణి తెలుగు వ్యాకరణ గ్రంథాలను రచించారు. తెలుగు వ్యాకరణంలో దంత్య తాలవ్యాలను వెంకటార్యులే ముందుగా ప్రవేశ పెట్టారు. వేదాలు, ఉపనిషత్తులను అధ్యయనం చేశారు. యాజ్ఞ వల్క్యుని పరాశర సంహితను తెలుగులోకి అనువదించారు. చిన్నయ సూరి, సి.పి. బ్రౌన్ నుంచి బహుజనపల్లి సీతారామాచార్యుల వరకూ, అందరికీ మార్గ దర్శనం కలిగించిన మొదటి అకారాది నిఘంటువు ఆంధ్ర దీపిక నిఘంటు కర్త పండితరాయ మామిడి వెంక య్య (1764 - 1834). రెండు వందల పదిహేనేళ్ల క్రితం 1806లో ఆంధ్ర దీపిక కూర్పు జరిగిందంటే సామాన్యమైన విషయం ఏమీ కాదు. పంతొమ్మిదో శతాబ్దానికి ముందు తెలుగు నిఘంటువులన్నీ ప్రాచీన సంస్కృత నిఘంటువులు లాగే పద్య రూపం లోనే ఉండేవి. అకారాది క్రమంలో సామాన్యులకు అందుబాటులో లేవు. అలాంటి సమయంలో, శబ్దార్థ కల్పతరువు పేరిట సంస్కృత పదాలకు సంస్కృ తంలో, తెలుగులో అర్థాలిచ్చిన నిఘంటువును వెంకయ్య సమకూర్చారు. భారతీయ భాషల్లో అకా రాది నిఘంటువుల్లో ఇదే మొదటిది. కావచ్చని కొందరు విశ్లేషకుల అభిప్రాయం. మామిడి వెంకటార్యులు 1764 మార్చి16న బందరు పరాసుపేట లోని విజయలక్ష్మీ, వెంకన్నలకు జన్మించారు. బందరులో దుకాణ దారునిగా ఉన్న వెంకటార్యులు ఒక పండితునిగా, తెలుగుభాషా ఉద్ధార కునిగా ప్రశంసలందు

# చిరస్మరణీయులు పొట్టి శ్రీరాములు

**ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం**

**వైకాపా జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్**





**శ్రీకాకుళం , ప్రజా జ్యోతి న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరహార దీక్ష చేసి అశువులు బాసిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు అని వైకాపా జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ బోధించిన సత్యము , అహింస ను ఆయుధంగా చేసుకుని ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. బడుగు ,బలహీన వర్గాలకు హరిజనోద్ధరనకు పాటుపడి భాషా ప్రయుక్త రాష్ట్రానికై ఉద్యమించిన మహనీయుడు అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని తెలిపారు. ఈ సందర్భంగా వైకాపా రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట సత్యన్నారాయణ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నారు. ఆయన కృషి తోనే తెలుగు వారికి తెలుగు రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఈ సందర్భంగా వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాలకు కారణ భూతుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. తెలుగు వారికి ఒక ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ఆశయంతో ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను అర్పించిన ఆయన త్యాగం వెలకట్టలేనిదన్నారు. అనంతరం పొందూరు మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన అడుగు జాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

## లోవరాజు కుటుంబ సభ్యులకి అండగా పదవ తరగతి 2002-03 పూర్వ విద్యార్థులు

**ఇటీవలే గుండెపోటుతో మరణించిన లోవరాజు**

**పదవ తరగతి 2002-03 బ్యాచ్ తరపున 40000 రూపాయలు ఆర్థిక సహాయం**

**భవిష్యత్లో పిల్లల చదువులకు అండగా ఉంటానని హామీ**



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్.. వీరబాబు** ప్రత్తిపాడు, ఆపదల అంటే సొంత మనుష్యులే ఆమడ దూరంలో ఉండే ఈ రోజుల్లో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం లంపకలోవ హై స్కూల్లో 2002-03 వ సంవత్సరంలో 10 వ తరగతి చదువుకున్న విద్యార్థులు గొప్ప మనసు చాటుకున్నారు.తమతో పాటు చదువుకొని ఆడుతూ పాడుతూ తిరిగిన ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి గ్రామానికి చెందిన లక్కాకుల లోవరాజు (37) గుండెపోటుతో మరణించడంతో మానవతా దృక్పధంతో 40000 రూపాయలు పూర్వ పదవ తరగతి విద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు.ఈ సహాయాన్ని లోవరాజు భార్య మరియు కుమారులకు పెద శంకర్లపూడి వెళ్లి వాళ్ళ కుటుంబ సభ్యులని పరామర్శించి అందించారు. భవిష్యత్లో మీ కుటుంబానికి పిల్లల చదువులతో పాటు ఏ ఆర్థిక సహాయం చేయడానికైనా ముందు ఉంటామని లోవరాజు కుటుంబ సభ్యులకు అందరి తరపున ఒంపోలు సురేష్, తుమ్మల నాగేశ్వరరావు (సుబ్బు),పొన్నగంటి రామకృష్ణ పోతు రాజు శ్రీను భరోసా కల్పించారు.సుబ్బు తుమ్మల 1000, ఒంపోలు సురేష్ 1000,యర్రల నవీన్ 1000,వానపల్లి దుర్గ 2000,కొప్పిశెట్టి అరుణ్ కుమార్ 1000,బుర్రి మమత 2000,శీరం శివ 1000,నెల్లిపూడి సూర్య ప్రకాష్ 1000, దారబోయిన వీరబాబు 1000,సూర్నీడి రాజేష్ 2000, చేదులూరి శాంతి 1000,కొట్టేటి చక్రధర్ 3000,గంటల జగదీశ్ 1000,చింతల దేవి 2000,పల్లి రవిశేఖర్ 1000,దలే దేవి 1000,సిగిరెడ్డి బాబ్జి 1000,బంగారు ప్రసాద్ 2000,బెణికం సుధారాణి 1009,రీసు వెంకటేష్ 1000, ఒమ్మి సురేష్ 3000,ఉమ్మిడి పుల్లయ్య 1000,నట్టే లోవబాబు 1000,దూళ్ల ధనలక్ష్మి 1000,దాట్ల ప్రజ్ఞ 2000,పొన్నగంటి రామకృష్ణ 1000,వెదుళ్ల లోవరాజు 1000,దలే శ్రీను 1000,రామిశెట్టి సూర్య భాస్కరమణి 1000 తదితరులు ఈ ఆర్థిక సహాయం చేసిన వారిలో ఉన్నారు

# నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం..

**పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు..**

**పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్తు సరఫరా..**

**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు..**

**పరీక్ష ప్రారంభం అయ్యే గంట ముందు పరీక్ష కేంద్రంలోకి అనుమతి..**

**పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి ప్రారంభం..**

**మెడికల్ క్యాంపు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ , అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలి**

**కలెక్టర్ పి ప్రశాంతి..**



రాజమహేంద్రవరం, మార్చి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి) తూర్పు గోదావరి జిల్లాలో 10 వ తరగతి పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు 25,723 మంది విద్యార్థులు 134 పరీక్షా కేంద్రాల్లో వార్షిక పరీక్షలకు హాజరు కానున్నట్లు కలెక్టర్ పి ప్రశాంతి వెల్లడించారు. 10 వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై సమన్వయ శాఖల అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. పదవ తరగతి పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు 24763 మందికి గాను ( బాలురు 12791 బాలికలు 11972), ప్రవేటు విద్యార్థులు 960 ( బాలురు 591 , బాలికలు 369) మంది విద్యార్థు లకు 134 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. కేంద్రాల పర్యవేక్షణకు 1100 మంది ఇన్విజిలేటర్ లను నియమించారు.పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు, ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను భద్ర పరిచిన సెంట్రల్ స్ట్రాంగ్ రూమ్ నుంచి ఆయా పరీక్షా కేంద్రాలకు తరలించే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్దుష్టమైన రూట్ మ్యాప్ ను అనుసరించి ముందస్తుగా పరీక్ష కేంద్రాలకు మెటీరియల్ తరలింపు చెయ్యాలని అన్నారు. పరీక్ష పూర్తి అయిన తర్వాత పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా పంపే ప్రక్రియ లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి విద్యార్థులను గంట ముందుగానే అనుమతి ఇవ్వాలన్నారు. విద్యార్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి అని పేర్కొన్నారు. 10 వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకూ ఉంటుందని తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న జెరాక్స్ సెంటర్ లు మూసి వేయించాలన్నారు. ఇద్దరు ఏ ఎన్ ఎం లతో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీసు అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల సంఖ్య ఆధారంగా పోలీసు భద్రత, ఫ్రిస్కింగ్ కోసం మహిళా పోలీసు సిబ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష ప్రారంభం కు గంట ముందు, తరువాత రెండు గంటల పాటు నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా విద్యుత్తు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మునిసిపల్, పంచాయతీ అధికారులు సానిటేషన్, డ్రింకింగ్ వాటర్ సరఫరా కు చర్యలు తీసుకోవాలన్నారు. పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో జవాబు పత్రాలను స్పీడ్ పోస్టు ద్వారా పంపిణీ చెయ్యడానికి తగిన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రశ్న జవాబు పత్రాలు రవాణా చేసేందుకు అవసరమైన క్లోస్డ్ వాహనాలు, ఇతర వాహనాలు అందుబాటులో ఉంచాలని, జిల్లా పాఠశాల విద్యా అధికారి ముందస్తుగా ఇండెంట్ ఇవ్వాలని ఆదేశించారు.

# కలక్టరేట్ లో పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు..



**రాజమహేంద్రవరం, మార్చి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** కలెక్టరేట్ లో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, తదితరులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా డి ఆర్వో టి సీతారామ మూర్తి మాట్లాడుతూ, భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం నిరాహార దీక్ష చేపట్టి, ఆంధ్ర రాష్ట్ర%శీ% ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన గొప్పవ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. 1901 మార్చి 16 న నెల్లూరు జిల్లా పడమటిపల్లి లో ఆయన జన్మించారని అన్నారు. నేడూ ఆయన 125 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఘనంగా నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఏడాది మార్చి 16 న రాష్ట్ర ప్రభుత్వం ఆయన జన్మ దినాన్ని రాష్ట్ర వేడుకగా జరుపుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. లక్ష్య సాధనలో అటువంటి వ్యక్తుల నుంచి స్ఫూర్తి పొందాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి బి శశాంక , కలక్టరేట్ ఇతర కార్యాలయాల అధికారులు, ఉద్యోగులు, ఏ బి సి డబ్లయువో లు ముత్యాల సుబ్బారావు, పి రామకృష్ణ, హెచ్డబ్లయువో లు తదితరులు పాల్గొన్నారు.

## జిన్నూరులో వైభవంగా జరిగిన మడుగు మహాలక్ష్మి అమ్మ వారి జాతర.

**సుమారు అయిదు వేలమందికి అన్న సమారాధన.**

**ఆరు గ్రామాల భక్తులతో కిట కిట లాడిన ఆలయ ప్రాంగణం.**





**పోడూరు. ప్రజా జ్యోతి. (కొట్టి రామం.)మార్చి 16.** నాలుగు గ్రామాల సరిహద్దులో జిన్నూరులో పంట పొలాల మధ్య వేంచేసియున్న మడుగు మహాలక్ష్మి అమ్మవారి జాతర ఆదివారం వైభవంగా జరిగింది. అమ్మవారి జాతరను తిలకించడానికి జిన్నూరు, మట్టపర్రు, పెనుమదం, ఉల్లంపర్రు పాలకొల్లు వేడంగి గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పూజలు జరిపి కానుకలు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో సుమారు ఐదు వేల మందికి భారీ ఎత్తున అన్న సమారాధన జరిపారు. ఆలయం వద్ద జరిగిన గరగల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయం సమీపంలో జిన్నూరు జన సైనికులు చలివేంద్రం ఏర్పాటు చేసి దర్శనానికి వచ్చిన భక్తులందరికీ చల్లటి మజ్జిగను అందించారు. కమిటీ సభ్యులు సారిక గణపతి గుబ్బల ఆనందరావు పెన్మత్స గోపాల కృష్ణంరాజు (గోపాలం) అన్నాజీ జన మీసాల నరసింహులు రెడ్డి ఆనందం జి శేఖర్ జి పెద్దిరాజు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## రాయలసీమ కరువు, వలసలు, త్రాగు నీరు సమస్యలు ప్రభుత్వానికి పట్టదా?



**ప్రజా జ్యోతి : మార్చి 16** రాయలసీమ కరువు, వలసలు, త్రాగు నీరు, సమస్యలు ప్రభుత్వానికి పట్టదా??? రాజకీయ నాయకుల పాలకుల నిర్లక్ష్యం బాధ్యులు పాలించే నాయకులే? రాయలసీమ సమస్యలు పట్టి పట్టనట్లు వుండీ, రాయలసీమ సమస్యలపై గళం విప్పకుండ, స్వలాభలకు ఉపయోగిస్తున్నారు. రాయలసీమ కన్నీటి గాధలు, చూసి, చూడనట్లు ఉండటం, రాయలసీమ ప్రజలు చేసుకొన్నే పాపం, ఇప్పటికైనా ప్రభుత్వం, రాజకీయ నాయకులు, మేలుకొని,పాలించే ఎంమ్మెల్యే, ఎంపీ లు ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి రాయలసీమ ప్రజలు, రైతుల సమస్య, సాగు నీరు, త్రాగు నీరు సమస్యలు పరిష్కరించాలని ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షులు కె. బలరాం ప్రభుత్వాన్ని కోరారు ,అలగే రాయలసీమ సమస్యలు పరిష్కరించాక పోతే,జూన్ నెలలో రాయలసీమ ప్రజలతో విజయవాడ నందు దీక్షలు చేపట్టనున్నామని అన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్సీ.



**మడకశిర,మార్చి16, ప్రజా జ్యోతి:** నేడు పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు మాజీ ఎమ్మెల్సీ గుండు మాల తిప్పేస్వామి శు భాకాంక్షలు తెలిపారు.అందరూ చక్కగా పరీక్షలు రాయాలని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు.సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోండి. ఎటువంటి ఒత్తిడికి గురికావద్దన్నారు.ఇన్నాళ్లు మీరు చదివిన కష్టం ఫలితాల రూపంలో వచ్చే పరీక్ష సమయం అని ప్రశాంతంగా పరీక్ష రాయాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు మంచినీరు సౌకర్యాలు నీడ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

## సౌజన్య బగాదికి పి.హెచ్.డి ప్రదానం



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస కు చెందిన బగాది సౌజన్య కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఎచ్చెర్ల పి.హెచ్.డి ప్రధానం చేశారు. ప్రొఫెసర్ తమ్మినేని కామరాజు మార్గదర్శకంలో ఉద్యోగుల నిమగ్నత పై ఈమె చేసిన పరిశోధనకు గానూ పి.హెచ్.డి పట్టాను పొందింది. ఈమె తల్లిదండ్రులు డా.బి సత్యానంద్ రావు , విజయబాల ఉపాధ్యాయ వృత్తిలో సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ పరిశోధనా ఫలితాలు గృహ ఉపకరణాల పరిశ్రమలో ఉత్పత్తి తీరు , ఉద్యోగ సంతృప్తిని పెంచడం పై వెలుగును ఇస్తుందని తెలిపారు.

## ఆత్మవిశ్వాసం తో పరీక్షలు రాయాలి

**పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపిన వైకాపా మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో పొందూరు మండల పదవ తరగతి విద్యార్థులకు వైకాపా మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ అల్ ద బెస్ట్ తెలియజేశారు. ఎలాంటి ఒత్తిడి లకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు పరీక్షలు రాయాలని తెలిపారు. ఎటువంటి భయాందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. కష్టపడి చదివి పరీక్షల్లో మంచిగా ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలను పొందాలని ఆకాంక్షించారు. భవిష్యత్ లో ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు తొలి అడుగు వేస్తున్న తరుణంలో ప్రతీ ఒక్క విద్యార్థి లక్ష్యం పైనే దృష్టి పెట్టాలన్నారు. తల్లి దండ్రుల ఆశయాలకు అనుగుణంగా మంచి మార్కులు సాధించి వారికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకుని రావాలన్నారు.

# మహిళలు చిన్నారుల రక్షణకు శక్తి టీంలు ఏర్పాటు..

**జిల్లా అదనపల్లి ఎస్పీ సూర్యచంద్రరావు..**




**ఏలూరు, మార్చి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** మహిళలు, చిన్నారుల రక్షణకు శక్తి టీం లు ఏర్పాటు చేసినట్లు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూరి చందర్రావు పేర్కొన్నారు. జిల్లాలో ఏలూరు టౌన్, ఏలూరు,జంగారెడ్డి గూడెం,పోలవరం సబ్ డివిజన్ మరియు నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో ఆరు శక్తి టీం లను జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆరుగురు సభ్యులతో ఆరు బృందాలుగా 36 మందితో శక్తి టీమ్స్ ఏర్పాటు చేసినట్లు ఏ ఎస్ పి తెలిపారు. మహిళలు,చిన్నారుల భద్రతే లక్ష్యంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'శక్తి' యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేకంగా జిల్లాలో శక్తి టీమ్స్ ను జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఆదివారం శక్తి టీం సభ్యులను జెండా ఊపి ప్రారంభించారు.క్రొత్తగా ఏర్పాటు చేసిన శక్తి టీమ్స్ తో జిల్లా పోలీసు కార్యాలయంలో సమేకమై, వారు నిర్వర్తించే విధులు, చేపట్టాల్సిన కార్యక్రమాలను జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ వివరించారు. రాష్ట్రంలో మహిళల పట్ల ఎటువంటి దాడులు,అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్' ను జిల్లాలో ఏర్పాటు చేసామని అదనపు తెలిపారు.ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, ఆర్టీసీ బస్టాండ్లు, ముఖ్య కూడళ్ళను మఫ్టీలో నిఘా ఉంటుందని, ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తారు. మహిళా వివక్ష, హింస, లైంగిక వేధింపులకు సమాజంలో స్థానం లేదన్నారు. మహిళల రక్షణకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యతనిస్తుందని అందుకు అనుగుణంగా అనేక కార్యక్రమాలను చేపట్టడంతో పాటు క్షేత్ర స్థాయిలో అమలు చేస్తుందని అన్నారు.ఈ టీమ్స్ లో ఎస్సై నేతృత్వంలో ఇద్దరు మహిళా సిబ్బంది, ముగ్గురు కానిస్టేబుళ్లు మొత్తం ఆరుగురు సభ్యులు ఉంటారన్నారు.ఈ బృందాలు మఫ్టీలో విధులు నిర్వహిస్తాయన్నారు. అత్యవసర సమయంలో శక్తి యాప్ కు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112,100 కాల్స్ తో సంఘటన స్థలంకు ఈ టీమ్స్ వెళ్తాయన్నారు. కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలంనకు చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమ య్యేలా చర్యలు తీసుకుంటాయని అన్నారు.మహిళలకు రక్షణ గా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించేలా సూచనలు చేశామన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ ఏవిధంగా పని చేస్తుందన్న విషయాన్ని మహిళలకు వివరించేలా టీమ్స్ తెలియజేశామన్నారు. వారితో బాడీ వరన్ కెమెరా, డ్రోన్ లతో నిఘా ఉంటుందన్నారు. ఫిర్యాదు నమోదు, తప్పిపోయిన పిల్లల గురించి రిపోర్టు చేయడం, అక్రమ కార్యకలాపాలపై రిపోర్టు చేయడం, నైట్ షెల్టర్స్, భద్రతతో కూడిన ప్రయాణం, పోలీసు అధికారుల వివరాలు మరియు మొబైల్ నెంబర్ లు, వాట్సాప్ గవర్నెన్స్, అత్యవసర కాంటాక్ట్ లాంటి ఎన్నో అధునాతన ఫీచర్స్ ను ఈ "శక్తి" యాప్ లో పొందుపరచడం జరిగిందని ఏ ఎస్ పి సూర్యచంద్రరావు వివరించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం..

**డి.ఎస్.పి శ్రీమతి ఎం శ్రావణి..**

**అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఘన నివాళి**



**అనకాపల్లి, మార్చి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు, అమరజీవి పొట్టి శ్రీరాములు అని అనకాపల్లి సబ్ డివిజన్ డి.ఎస్.పి శ్రీమతి ఎం శ్రావణి కొనియాడారు. పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ, భాషా ప్రాతిపదికపై ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. తెలుగు భాషా వేదికగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం చేపట్టిన ఆయన ఆమరణ నిరాహార దీక్ష, భారత రాజకీయ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టమని అన్నారు. మహాత్మా గాంధీ సిద్ధాంతాలను అనుసరించి, సత్యం, అహింస, హరిజనోద్ధరణ లక్ష్యంగా జీవించిన పొట్టి శ్రీరాములు త్యాగం, భారతీయులందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగు ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఆయన, చివరికి ప్రాణ త్యాగం చేసి భాషా సమగ్రతకు మార్గదర్శకుడయ్యారు అని ప్రశంసించారు. కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ టి.వి.విజయ్ కుమార్, ఎస్సై సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు..

**జిల్లా ఏ ఎస్ పి సూర్యచంద్రరావు..**

**జిల్లా పోలీస్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి..**




**ఏలూరు, మార్చి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములని ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు కొనియాడారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి ని పురస్కరించుకుని ఏలూరు జిల్లా ఎస్పీప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మహాత్మా గాంధీ సిద్ధాంతాలను అనుసరించిన గొప్ప నాయకుడు అని, ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు తన ప్రాణాలను అర్పించిన మహాపురుషుడు అని కొనియాడారు. నెల్లూరు జిల్లా లో1901 మార్చి 16న జన్మించారని, ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది తెలుగు ప్రజల హక్కుల కోసం పోరాటం చేసి 15 డిసెంబర్ 1952 డిసెంబర్ 15న (ఉపవాస దీక్షలో) ప్రాణాలను కోల్పోయారని అన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పిలుపు మేరకు భాగస్వాములయ్యారని తెలుగువారి కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం నిరాహార దీక్ష చేశారు. పొట్టి శ్రీరాములు చేపట్టిన నిరాహార దీక్ష 58 రోజులు కొనసాగింది. దీని ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించింది. 1953లో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం ప్రత్యేకంగా ఏర్పడిందని పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది అని అన్నారు. ప్రతి సంవత్సరం ఆయన జయంతిని ఘనంగా నిర్వహిస్తారు అని పేర్కొన్నారు.పొట్టి శ్రీరాములు జీవితం మనకు ధైర్యం, త్యాగం, పట్టుదల ఎలా ఉండాలో నేర్పుతుంది. తెలుగు ప్రజల భవిష్యత్తు కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడికి మనం గౌరవంగా శ్రద్ధాంజలి ఘటించాలని నేటితర యువతీ యువకులకు ఆయన ఆదర్శప్రాయుడని ఏ ఎస్ పి సూర్యచంద్రరావు కొనియాడారు. అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్పి సిసి అబ్దుల్ అలీమ్, ఆర్ ఐ పవన్ కుమార్, కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి రవికుమార్, ఎస్సై రాజా రెడ్డి, ఆర్ఎస్ఐ భాస్కరరావు, పోలీస్ సిబ్బంది మరియు ప్రధాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు పొట్టి శ్రీరాములు..

**అమర జీవి జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన జిల్లా కలెక్టర్..**



**బాపట్ల, మార్చి 16 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్):** ప్రాణ త్యాగంతో తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన అమరజీవి పొట్టి శ్రీరాములను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల ఆవరణలో ఆదివారం జరిగింది. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అధికారులు, పుర ప్రముఖులు పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ అహింస పద్ధతిలో ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన మహనీయులు శ్రీపొట్టి శ్రీరాములని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర సాధకుడిగా శ్రీపొట్టి శ్రీరాములు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తమిళనాడులో మిళితమైన తెలుగు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను గుర్తించడమే గాకుండా, విశేషంగా పోరాడిన గొప్ప యోధుడన్నారు. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని 50 రోజులకు పైగానే ఆమరణ నిరాహార దీక్ష చేసిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రం కావాలని చేపట్టిన పోరాటంలో తన ప్రాణాలను పణంగా పెట్టారన్నారు. మానవులకు సాధ్యం కాదేమో అనిపించేలా పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టారని వివరించారు. సమాజంలో నేటి యువత ఆయన కృషిని గుర్తించలేకపోవడం బాధాకరమన్నారు. హైదరాబాద్ రాజధానిగా 60 ఏళ్ళు గడిచిన తదుపరి మరో ఉద్యమం పైకి లేవడంతో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలుగా విడిపోయిందన్నారు. 16 వేల కోట్ల లోటు బడ్జెట్ తో ఏర్పడిన ప్రత్యేక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాటలోకి రానుందన్నారు. పొట్టి శ్రీరాముల ప్రాణత్యాగం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి కలిగించాలని పాఠ్యాంశాలలో ఉంచినప్పటికీ యువత గుర్తించలేక పోతుందన్నారు. తెలుగు రాష్ట్రం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన కోరారు.భాష ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడటానికి ఆద్యుడు పొట్టి శ్రీరాములేనని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రం నిర్మాణంలో పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. ఆయన పోరాటంతోనే ఏపీ ఏర్పడిందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారిణి శివలీల, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, డీఈఓ పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ విజయమ్మ, జిల్లా అధికారులు, టిడిపి నాయకులు రామ సుబ్బారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## పెద్దిపాలెం గ్రామంలో మురళిరాజు పర్యటన



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో దేవ లక్ష్మణ్ గారి సోదరుడు కుమార్తె ఓణీ ఫంక్షన్ లో పాల్గొన్న ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %e% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోవ బాబు, మేక వంటిబాబు ,వీరనాలు నాగేశ్వరరావు కోలా తాతబాబు ,జువ్వల దొరబాబు ,దాడి పుత్రయ్య ,కోలా సూరిబాబు ,మద్ది సుబ్బారావు ,ముఖ్య నాయకులు తూపాటి బాబ్జి , తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షలకు పటిష్ట బందోబస్తు..

**జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా..**



**అనకాపల్లి, మార్చి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నేటి నుండి ప్రారంభం కాను ఎస్.ఎస్.సీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.మార్చి 17 నుండి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు వ్రాత పరీక్షలు నిర్వహించబడనున్న నేపథ్యంలో, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనకాపల్లి జిల్లాలో మొత్తం 107 పరీక్షా కేంద్రాల్లో 22,042 మంది విద్యార్థులు (బాలురు – 10,435, బాలికలు – 10,339) పరీక్షలకు హాజరుకానున్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు ఘన నివాళి..



**కాకినాడ, మార్చి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ఘన నివాళి అర్పించారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ, శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారని కొనియాడారు. ఆయన సేవ నిరతికి గుర్తుగా ప్రతి సంవత్సరం మార్చి 16న ఆయన జయంతిని ఘనంగా జరుపుకుంటామని గుర్తు చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన ఎం జెవి భాస్కరరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీహరి రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు మెటల్ అక్రమ తవ్వకాలు..
## వాహనాలు స్వాధీనం..



**కొవ్వూరు, మార్చి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** కొవ్వూరు మండలం దేచెర్ల గ్రామంలోని ఎస్ వై నెంబర్ 84 వద్ద మెసర్స్ కే వి ఆర్ స్టోన్ క్రషర్ ద్వారా రోడ్డు మెటల్ అక్రమ తవ్వకంలో పాల్గొన్న 3 కంప్రెసర్లు మరియు 2 ట్రిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా మైన్స్ శాఖ సహాయ సంచాలకులు డి.ఫణి భూషణ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీజ్ చేసిన వాహనాలను సేఫ్ కస్టడీ కోసం కొవ్వూరు పోలీస్ స్టేషన్ కు తరలించి, వాహనాలను స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు అప్పగించారు. ఈ దాడుల్లో సర్వేయర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**ఐద్వేల్ మార్చి 16 (ప్రజా జ్యోతి న్యూస్)**



ఈరోజు బద్వేలు టౌన్ సిద్దవటం రోడ్డు త్యాగరాజ కాలనీ లో నూతనంగా నిర్మించిన దేవస్థానం నందు సీతా రామాంజనేయ స్వామి, త్యాగరాజ స్వామి, పోలేరమ్మ తల్లి, శారదాదేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి. ఎమ్మెల్యే డాక్టర్ సుధా. ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి, రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి యద్దారెడ్డి, అట్లూరు మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు, కౌన్సిలర్ రజిని, సింగ సాని రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు....

**పాతపట్నం మార్చి16, ప్రజా జ్యోతి న్యూస్** గ్రంధాలయ శాఖ పాతపట్నం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రంధాల అధికారి కాళ్ళ రాజు అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న రిటైర్డ్ ఎంపీడీవో ఎస్ చిరంజీవి, గంగువాడ పీహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.పూర్ణిమ మొదటిగా పొట్టి శ్రీరాములు చిత్రపటంనకు పూల మాలాంకరణ గావించారు.అనంతరం గ్రంథాల అధికారి కాళ్ళ రాజు మాట్లాడుతూ 16.03.1901 తేదీన జన్మించిన శ్రీ పొట్టి శ్రీరాములు సానిటరీ ఇంజనీరింగ్ లో పట్టబద్రులై సోషల్ యాక్టివిటీ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తూ.. గాంధీజీ చేస్తున్న భారత జాతీయ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ..ఉప్పు సత్యాగ్రహము.. క్విట్ ఇండియా ఉద్యమాలను ఆంధ్రప్రదేశలో ఉద్యమాలు నడిపిన దేశభక్తులు.. తెలుగు ప్రజల కొరకు ప్రత్యేక తెలుగు రాష్ట్రం కావాలని 56 దినములు ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ 1952లో కన్నుమూశారు.. అనంతరం భాషా ప్రయుక్త రాష్ట్రంనుగా 1953 ఆంధ్ర రాష్ట్రము ఏర్పాటు అయినది.. తదుపరి వీరికి అమరజీవిగా ఫౌండింగ్ ఫాదర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా పిలిచే వారిని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠకులు ఐ .ప్రసాదు ఓ. పాలయ్య, బి. వంశీకృష్ణ, ఆర్. జోగేశ్వరరావు, ఎస్. సూర్య వర్ధన్, పి. జోగారావు, ఎం. రాజు, కే. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..



# 20.540 కిలోల గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు నిందితులు అరెస్ట్..

**పాతపట్నం మార్చి 16, ప్రజా జ్యోతి న్యూస్.** నిందితుల నుండి 2 సెల్ ఫోన్ల ను పాతపట్నం పోలీస్లు స్వాధీనం చేసుకున్నారు.. 15-03-2025 ది నాడు మద్యాహ్నం 02:00 గంటల సమయం పాతపట్నం మండలం లో గల కాపుగోపాలపురం జంక్షన్ వద్ద గంజాయి తో పట్టుబడిన నిందితులను అరెస్ట్ చేసి వారి అతని వద్ద నుండి 20.540 కిలోల గంజాయిని మరియు 2 సెల్ ఫోన్ల ను పాతపట్నం పోలీస్ వారు స్వాధీనం చేసుకున్నట్టు టెక్కలి డిఎస్పి డి.ఎస్.ఆర్.వి.ఎస్.ఎన్. మూర్తి.ఆదివారం నాడు పాతపట్నం పోలీసు స్టేషను లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయుల తో నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా, సారవకోట మండలం, అలుదు గ్రామానికి చెందిన సాగిపల్లి పవన్ అలియాస్ రోషన్, %ూ/శీ% లేట్ కాంతారావు,24 సం", రెల్లి కులానికి చెందిన అనునతడు స్థానికంగా పాతపట్నం లో అద్దె ఇంటిలో నివాసముంటూ, పెయింటింగ్ మేస్త్రి పనులు చేసుకుంటూ గంజాయి త్రాగడానికి అలవాటు పడ్డాడు. గతంలో కొద్ది మొత్తాలలో గంజాయిని ఒడిస్సా రాష్ట్రం, గజపతి జిల్లా, పర్లాఖేముండి దగ్గరలో నున్న జాజిపూర్ గ్రామానికి చెందిన అశోక్ కుమార్ పాణిగ్రాహి, అలియాస్ సీతారాం %ూ/శీ% లేటు లిమేజ్ చరణ్ పాణిగ్రాహి59సం"సం,: ఒరియా బ్రాహ్మణ కులానికి చెందిన అనునతని వద్ద త్రాగడానికి తెచ్చుకుంటూ, ఆర్థిక పరిస్థితుల లేమి కారణంగా కొద్ది మొత్తాలలో అతని వద్ద నుండే కొనుక్కుని ఆంధ్ర ప్రాంతంలలో అమ్మకం జరుపుతున్నాడు.



ఇలా ఉండగా మూడు రోజుల క్రితం 20 కేజీల గంజాయిని సరఫరా చేయడానికి గాను అశోక్ కుమార్ పాణిగ్రాహి తో 60,000/-లకు ఒప్పందం కుదుర్చుకొన్నాడు. నిన్నటి దినం 15-03-2025 ది మద్యాహ్నం అశోక్ కుమార్ పాణిగ్రాహి గంజాయిని పర్లాఖిమిడి నుండి పాతపట్నం తరలిస్తూ సాగిపల్లి పవన్ కు అప్పగించే క్రమములో కాపుగోపాలపురం జంక్షన్ వద్ద ఇరువురు పాటపట్నం పోలీసువారికి 20.540 కేజీల గంజాయి తో పట్టుబడ్డారని సాగిపల్లి పవన్ పై ఇదివరకు ఆమదాలవలస, ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్ లలో ఎన్.డి.పి.ఎస్ కేసులు ఉన్నవి. అదే విధముగా అశోక్ కుమార్ పాణిగ్రాహి పై ఇచ్ఛాపురం పోలీస్ స్టేషన్ లో ఎన్ డి.పి.ఎస్ కేసులు ఉన్నయని తెలియచేసారు నిందితుల పై కేసు నమోదు చేశామని తెలిపారు. గంజాయిని పట్టుకోవటంలో చాకచక్యంగా వ్యవహరించిన పాతపట్నం సీఐ వి రామారావు, ఎస్ఐ బి.లావణ్య ,ఏఎస్ఐ కృష్ణారావును అలాగే పోలీస్ సిబ్బంది మదన్మోహన్ రామకృష్ణను జిల్లా అధికారులు ప్రత్యేకంగా అభినందించారు..

# మహిళలు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి







- మనం చేసే పని మంచి అయినప్పుడు ఎక్కడా రాజీ పడవద్దు
- ఎమ్మెల్యే సునీతకు మహిళా శిరోమణి పురస్కారం
- ప్రాచీన శివాలయం ఐముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు

**అనంతపురం మార్చి 16:** మహిళలు ఎన్ని కష్టాలు ఉన్నా ధైర్యంగా ముందుకు వెళ్లి రాణించాలని మహిళలు తమ జీవితంలో ఎదురవుతున్న సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. పెనుకొండలోని మార్కెట్ యార్డులో జాబిలి మాసపత్రిక 12వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి సవిత, ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా ఎస్పీ రత్న, అధికారులు, మహిళా శిరోమణి పురస్కార గ్రహీతలు, నిర్వాహకులు, మేధావులు, పాత్రికేయ మిత్రులు, పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే సునీత, మంత్రి సవిత, జిల్లా ఎస్పీ రత్నతో పాటు ఇతర ప్రముఖులు ఈ మహిళా శిరోమణి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ జాబిలి మాసపత్రిక నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. తమ సొంత ఊరిలా భావించే పెనుకొండలో పురస్కారం అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నా రాజకీయ జీవితం ఇక్కడి నుంచే ప్రారంభమైందని గుర్తు చేసుకున్నారు. ప్రతి మహిళ జీవితంలో అనేక కష్ట, నష్టాలు చవి చూస్తుంటారని.. కానీ వాటిన్నింటినీ ఓర్పుగా భరిస్తూ.. కుటుంబాన్ని నెట్టుకొస్తారన్నారు. దీంతో పాటు ఒక్కోసారి ఒడిదుడుకులు కూడా ఎదరవుతుంటాయని.. అలాంటప్పుడు ఎక్కడా కుంగిపోకూడదన్నారు. మనం చేసేది తప్పు కానప్పుడు ఎక్కడా రాజీ పడవద్దన్నారు. మరోవైపు మహిళలకు మొదటి నుంచి ప్రధాన్యం ఇస్తున్నది తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. ఎన్టీఆర్ దగ్గర నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వరకు అంతా మహిళలకే ఎక్కువగా అవకాశాలు దక్కాలని చూశారన్నారు. ఈసారి బడ్జెట్ లో మహిళలకు ఎక్కువగా ప్రధాన్యత ఇచ్చారన్నారు... ప్రాచీన శివాలయం ఐముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు పెనుకొండ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే సునీత ముందుగా పట్టణంలోని ప్రాచీన శివాలయం ఐముక్తేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికున్న ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు. విజయనగర సామ్రాజ్య పూర్వ రాజధాని నగరమైన పెనుకొండలోని ఈ ఆలయానికి ఒక ప్రత్యేక ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఒకటో దేవరాయలు పెనుకొండలో ఉన్న సమయంలో విజయనగర రాజ్య ఆవిర్భావ కాలానికి చెందిన ఐముక్తేశ్వరాలయాన్ని పునర్ నిర్మించి, శివలింగాన్ని పునః ప్రతిష్ఠ చేసి, సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. గర్భగుడి, అంతరాళం, ముఖమండపం, మహామండపం, రంగమండపం, యాగ మండపాలతో ముక్తేశ్వర సన్నిధి సంపూర్ణ గుడిగా భాసిల్లుతోందన్నారు. ఇలా ఎంతో ప్రముఖ్యత గల ఆలయాన్ని సందర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు...

## 10 వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**అనంతపురం మార్చి 16:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో 10వ తరగతి పరీక్షలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్ట బందోబస్తుని ఏర్పాటు చేస్తున్నామని ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటున్నదని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రేపటి నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అన్నారువిద్యార్థులు ఎలాంటి సెల్ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, పర్సులు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేస్తామని ఎస్పీ జగదీష్ అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు... ప్రత్యేక పోలీసు బృందాలచే పరీక్షా కేంద్రాల వద్ద పెట్రోలింగ్ ముమ్మరంపరీక్ష కేంద్రాల సమీప ప్రాంతాల్లో పరీక్షలు ముగిసేంతవరకు జిరాక్స్/ప్రింటింగ్ సెంటర్లు మూసివేయించిన పోలీసులు పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగడానికి జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి పోలీస్ శాఖ తరుపున అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ పి జగదీష్ తెలిపారు.

## బాపనమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న విశ్వంభర సినిమా దర్శకుడు వశిష్ఠ

వశిష్టను సత్కరించిన రిటైర్డ్ జడ్జి రామ్మూర్తి వర్మ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మార్చి 16:** ప్రముఖ సినీ దర్శకుడు వశిష్ట , ఈయన తండ్రి ప్రముఖ నిర్మాత బన్ని సత్యనారాయణ రెడ్డిలు రామవరం లోని శ్రీశ్రీశ్రీ బాపనమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దర్శకుడు వశిష్టను ఆలయ కమిటీ రిటైర్డ్ జిల్లా జడ్జ్ రామ్మూర్తి వర్మ చేతుల మీదుగాఘనంగా సత్కరించి మేమెంటోను బహూకరించారు. ఈ సందర్భంగా దర్శకుడు వశిష్ట మాట్లాడుతూ ఈరోజు ఈ ప్రాంతంలో కొన్ని కార్యక్రమాల నిమిత్తం వచ్చానని మిత్రులు సబ్బెళ్ళశ్రీనివాసరెడ్డి, నల్లమిల్లి బుచ్చిరెడ్డి ల ద్వారా అమ్మవారి విశిష్టతను తెలుసుకొని ఈ చల్లని తల్లి గ్రామ దేవత బాపనమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించామని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి తనయుడు స్వర్గీయ సబ్బెళ్ళ సురేష్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన ఈఅమ్మవారి ఆలయం ఉన్న బాపనమ్మ తల్లి విగ్రహంలో ఎంతో కళ ఉందని అన్నారు.

## పొట్టి శ్రీరాములు జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం..

అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్..

అమరజీవి జయంతి ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు.

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు శ్రీరాములు..



**బాపట్ల, మార్చి 16 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ కొనియాడారు. శ్రీ పొట్టి శ్రీరాములు 124 వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అమరజీవి చిత్రపటానికి అడిషనల్ ఎస్పి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని తెలిపారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొని, పలుమార్లు జైలుకు వెళ్ళిన గాంధేయవాది అని వ్యాఖ్యానించారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస కు జీవితాంతం కృషి చేసిన మహనీయుడన్నారు. మద్రాసు రాజధానిగా ఉన్న ఉమ్మడి తమిళనాడు రాష్ట్రంలో వున్న తెలుగు వారు పడుతున్న కష్టాలకు చలించి, ఆంధ్రులు పడే ఇబ్బందులకు పరిష్కారం భాషా ప్రయుక్త రాష్ట్రం కావాలని ఉద్యమించి, ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి అమరులు అయ్యారన్నారు. పొట్టి శ్రీరాములు మరణానంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ఆంధ్రుల కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగనిరతిని ప్రతి తెలుగు వారు గుర్తు పెట్టుకోవాలన్నారు. నేటి యువత పొట్టి శ్రీరాములు జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం అహర్నిశలు పట్టు విడవకుండా కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్.బి సి.ఐ నారాయణ, ఆర్ఎస్ఐ సుధాకర్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అమరజీవి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన :రితీష్ రెడ్డి



**బద్వేల్ మార్చి 16 (ప్రజా జ్యోతి న్యూస్)** అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో బద్వేల్ టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి. టిడిపి నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారని కొనియాడారు. ఆయన సేవకు గుర్తుగా ప్రతి సంవత్సరం మార్చి 16న ఆయన జయంతిని ఘనంగా జరుపుకుంటామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుకి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే ఎంజీఆర్..



**పాతపట్నం మార్చి 16, ప్రజా జ్యోతి న్యూస్ న్యూస్ :-** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ కేంద్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో పుడతారు కొందరు మాత్రమే చరిత్రలకు ఎక్కుతారు నమ్మినదానికి కట్టుబడతారు లక్ష్యాన్ని సాధించడానికి ప్రాణాలు వదులుతారు చరిత్రలో కొన్ని పేజీలు శాశ్వతంగా మిగిల్చుకుంటారు ప్రతి ఆంధ్రుడు కి తెలుగువారికి ఆరాధ్యులు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కోసం ప్రాణాన్నిత్యాగం చేశారు స్వర్గీయ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యురేకా సైన్స్ ఎక్స్పోలో విక్టరీకి జిల్లా ప్రథమ స్థానం

**పాతపట్నం మార్చి 16, ప్రజా జ్యోతి న్యూస్** ఇటీవల జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యం లో జిల్లా స్థాయిలో నిర్వహించిన యురేకా సైన్స్ ఎక్స్పో నందు పర్యావరణ సుస్తిరాభి వృద్ధి అంశంలో విక్టరీ పాఠశాల విద్యార్థులు వివేక్,జస్వంత్,హర్షవర్ధన్ సమిష్టిగా ప్రదర్శించిన మోడల్ జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందింది అని జ. వి .వే. అధ్యక్షులు కుప్పిలి కామేశ్వర రావు,సైన్స్ ఎక్స్పో నాయకులు పి.గోవిందరావు తెలియజేసారు.ఇంతటి విజయానికి కారకులైన విద్యార్థులను,గైడ్ టీచర్ హేమసుందర్ ను ప్రిన్సిపాల్ శంకరనారాయణ,డైరెక్టర్లు అప్పారావు, తారకేశ్వరరావు,ఇతర ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని ఆకాక్షించారు.



## వేస్టు టు ఎనర్జీ ప్లాంటుకు వ్యతిరేకంగా

# తీర్మానం- గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి

**తూర్పుగోదావరి జిల్లా మార్చి 16:** ఈ సభలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... ఇప్పటికే కాలుష్యంతో నిండి ఉన్న బలభద్రపురం గ్రామంలో మరో కాలుష్యకారక పరిశ్రమ ఏర్పాటుకు తాను వ్యతిరేకిస్తున్నాని, ప్రజలు కూడావ్యతిరే కిస్తున్నారన్నారు. బిక్కవోలు మండలం కాపవరం పంచాయతీ కార్యాలయం వద్ద వేస్టు టు ఎనర్జీ ప్లాంటుకు వ్యతిరేకంగా తీర్మానం చేశారు. వాస్తవంగా ఇది కాపవరం పంచాయతీకి చెందిన బలభద్రపురం గ్రామానికి చాలా దగ్గరగా ఉందని వెల్లడించారు. దీని వల్ల కాపవరం కన్న కూడా బలభద్రపురం గ్రామస్థులు ఎక్కువ ఇబ్బంది పడతారని, ఈ రెండు గ్రామాలతో పాటు రోజూ వందల కొద్దీ వాహనాలు చెత్తతో వస్తుంటే ఆయా గ్రామాల వారు కూడా ఇబ్బంది పడతారని వెల్లడించారు. బలభద్రపురం గ్రామంలో ఇప్పటికే 200 నుంచి 300 మంది క్యాన్సర్ రోగంతో బాధ పడుతున్నట్టు తన దృష్టికి వచ్చిందని, దీనికి కారణాలను సవివరింగా తెలుసుకోవాలని వైద్యులకు కూడా కోరానని తెలిపారు. ఇలాంటి పరిస్థితిలో ఇక్కడ మళ్లీ మరో కాలుష్య కారక పరిశ్రమను నేను వ్యతిరేకించానని తెలిపారు. గతంలో గ్రాసిం ఇడస్ట్రీని కూడా వ్యతిరేకించానని తెలిపారు. బిక్కవోలు మండలం బలభద్రపురంలో భూగర్భ జలాల్లో ఉండాల్సిన పీహెచ్ కన్నా అధికంగా వస్తోందని దీనికి కూడా కారణం తెలుసుకోవాలని అన్నారు. వాస్తవంగా రాష్ట్రంతో ఇలాంటి పరిశ్రమలు ఆరు ఏర్పాటు చేద్దామని. నిర్ణయించారని, ఒక వైపున పెద్ద ఎత్తున పేరుకుపోతున్న చెత్తను వదిలించుకోవటంతో పాటు, చెత్త నుంచి విద్యుత్ రావటంతో కూడా మంచినే కదా! అనే అభిప్రాయం ప్రభుత్వానిదన్నారు. అయితే ఇలాంటి చోట ఏర్పాటు తగదని పురపాలక శాఖ మంత్రి నారాయణకు కూడా చెప్పనని వెల్లడించారు. వందశాతం దీన్ని నిలుపుదల చేయగలనని భావిస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దారు కృష్ణ, మండల కూటమి నేతలు నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి, సత్తిబాబు,తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు ప్రజల కోసం

# ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు

**- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్**

**విజయవాడ, మార్చి 16):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరాలకు ఆదర్శం. అందుకే అలాంటి మహనీయుడు ఆశయాలను, ఆలోచనలను స్ఫూర్తి గా పొందేందుకు వచ్చే ఏడాది కల్లా పశ్చిమ నియోజకవర్గంలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు కషి చేస్తానని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. సందర్భంగా ఎపి ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ ఆధ్వర్యం లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని సామరంగ చౌక్ సెంటర్ లో ఆదివారం ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలనే కతనిశ్చయంతో వున్నారని తెలిపారు. ఇక పశ్చిమ నియోజకవర్గాన్ని అత్యంత సుందరంగా ఆధునీకరణ చేసేందుకు చేపట్టబోయే పనుల్లో భాగంగా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో ముఖ్యంగా తెలుగు ప్రజల కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. పొట్టి శ్రీరాములు జీవితం ఎప్పటికీ అనుసరణీయమన్నారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం అనితరసాధ్యమంటూ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజు, కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వర్లు (చంటి), డివిజన్ ప్రధాన కార్యదర్శి అమరమురళి, టిడిపి నాయకులు శివశర్మ, నూకాల నాగేశ్వరరావు, పీతాబుజ్జి, సంతోష్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం మార్చి 16:** ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయం నందు అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇవాళ ఆరోగ్యపరంగా పేద ప్రజలకు నాణ్యమైన ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్యానీ అందిస్తూ ఇవాళ ఒక్కరోజే ఎల్ వో సి లు గాని లేక సీఎం రిలీఫ్ ఫండ్ కింద కానీ 47 లక్షల మొత్తాన్ని పేదలకు అందించడం జరిగింది దీనికి ధర్మవరం నియోజకవర్గం ప్రజల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అదేవిధంగా గత ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యాలు గాలికి వదిలేసి మౌలిక సదుపాయాలు గాలికి వదిలేసి ఆరోగ్య వ్యవస్థను అంతా భ్రష్టు పట్టించారు అని మంత్రి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, షాకే ఓబులేష్, రూరల్ అధ్యక్షులు చంద్ర శేఖర్,అంబటి సతీష్,తదితరులు పాల్గొన్నారు.



## నేసే పేట లో కూల్ చలివేంద్రం ఏర్పాటు!

**ధర్మవరం మార్చి 16:** ధర్మవరం నేసే పేటలోపట్టు చీరలు కోసం వచ్చే ఇతర ప్రాంతాల వారికి చల్లని నీరు అందించే విధంగా కూల్ చలి వేంద్రం 15 వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీ మతి కోటం సుశీల, కోటం ఆనంద్ దంపతులు ఆది వారం ప్రారంభించడం జరిగింది. ఈ దంపతులను పలువురు అభినందించారు.





## పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ...

**పాతపట్నం మార్చి 16, ప్రజా జ్యోతి న్యూస్** పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పాతపట్నం క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నాయకులతో కలసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర సాధనకోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములని అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని అన్నారు.

## కార్యకర్తల మొక్కుని చెల్లించిన ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు

**తూర్పుగోదావరి జిల్లా మార్చి 16:** ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అనపర్తి శాసనసభ్యులుగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గారు ఘన విజయం సాధించిన సందర్భంగా పాతవీరంపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మాచవరపు నారాయణరావు మరియు వారి కుటుంబ సభ్యులు మొక్కుకున్న మొక్కును ఈరోజు ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కుని చెల్లించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు.



## తిరుమలవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న దగ్గుపాటి ప్రసాద్

**స్వామి వారి కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్ష**

**తిరుపతి మార్చి 16:** తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో సుప్రభాత సేవలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఆదివారం తెల్లవారుజామున స్వామి వారి దర్శనానికి వెళ్లారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకుని ఎమ్మెల్యే సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి, కుమార్తె దగ్గుపాటి అశ్రిత, కుమారుడు దగ్గుపాటి మణిహాస్ లు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో చాలా సేపు కుటుంబసభ్యులతో కలిసి ఉన్నారు. స్వామి వారి కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని దగ్గుపాటి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నట్టు తెలిపారు. ఐదేళ్ల తర్వాత రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందన్నారు. స్వామి వారి ఆశీస్సులతో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.



## అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు, ప్రాణ త్యాగం మరువలేనివి...



**....పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పోలీసు అధికారులు**

**అనంతపురం మార్చి 16:** ఆంధ్రప్రదేశ్ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని... ఆ మహనీయుని ఆశయాలు స్ఫూర్తిగా చేసుకుందామని ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా అభిప్రాయపడ్డారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు పొట్టి శ్రీరాములు జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవలు, ప్రాణత్యాగం గురించి కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా చేసుకొని విధుల్లోపునరంకితం అవుదామని అదనపు ఎస్పీలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు పవన్ కుమార్, బాబు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బుల్, బాబ్జాన్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కదిరి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**కదిరి, మార్చి 16:** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కదిరి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకు న్నారు. జిల్లా కలెక్టర్ ఆలయానికి చేరుకోగా .. ఆలయ ఉప సహాయ కమిషనర్ వెండి దండి శ్రీనివాసరెడ్డి, ఆలయ ప్రధాన రుత్వికులు ఏవీ నరసింహా చార్యులు జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయం లోని రంగనాయక మండపంలో స్వామివారి ప్రత్యేక పూజలు జిల్లా కలెక్టర్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేస్తూ స్వామివారి చిత్రప టాన్ని బహుకరించి ఆశీర్వచనాలు పలికారు. ఆపై కలెక్టర్ కు శేష వస్త్రం కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డిఓ ఎన్ వి ఎస్ శర్మ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సస్పెన్షన్ కు విరుగుడు మంత్రం...
# వ్యూహాల్లో గులాబీ నేతలు




**హైదరాబాద్ :** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి.. స్పీకర్‌పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. చివరికి ఆయన సస్పెన్షన్‌కు దారి తీశాయి. ప్రజా సమస్యలపై గౌరవప్రదమైన చర్చ చేయాల్సిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. హద్దులు దాటి మాట్లాడారు. ముఖ్యంగా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా నిరసనలు వ్యకమయ్యాయి. కాంగ్రెస్ నేతలు ఆయన మాటలపై మండిపడ్డారు. స్పీకర్ స్థానానికి ఇచ్చే మర్యాద ఇదేనా అంటూ కడిగిపాడేశారు. మీడియాలో కూడా దీనిపై గట్టిగానే చర్చ జరిగింది. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై కవిత, కేటీఆర్, హరీష్ రావులు సచివాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. మొత్తం వ్యవహారాన్ని డైవర్ట్ చెయ్యాలని ప్రయత్నించారు. కానీ, అప్పటికే నష్టం జరిగిపోయింది.జగదీశ్ రెడ్డి తమ పార్టీ నేత కాబట్టి.. తప్పని పరిస్థితుల్లో మద్దుతుగా నిలవాల్సి వచ్చిందని పార్టీ శ్రేణులు అంటున్నాయి. పైగా.. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ సైతం అసహనం వ్యక్తం చేశారని తెలిసింది. జగదీశ్ రెడ్డికి క్లాస్ పీకారని సమాచారం. ఇకపై నోరు జాగ్రత్త.. బేకారు మాటలు వద్దని హెచ్చరించారని తెలిసింది. కేవలం ఒక్క రోజు మాత్రమే సభకు హాజరైన కేసీఆర్.. మున్ముందు జరిగే సమావేశాలకు కూడా హాజరయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తప్పకుండా హాజరు కావాల్సి ఉంటుంది. ఇలాంటి సమయంలో ఒక సెషన్ మొత్తానికి జగదీష్ రెడ్డి సస్పెండ్ కావడమనేది బీఆర్ఎస్‌కు మింగుడు పడని విషయం.అసెంబ్లీ సమావేశాలకు ముందు కేసీఆర్ ప్రత్యేకంగా బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. అప్పుడే ఆయన ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో జగదీశ్ రెడ్డితో ఆ వ్యాఖ్యలు కేసీఆరే చేయించి ఉంటారని కాంగ్రెస్ నేతలు సందేహిస్తున్నారు. ఆయన వ్యాఖ్యల వివాదం అటు తిరిగి ఇటు తిరిగి కేసీఆర్‌కు తగలడంతో పార్టీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయి. అందుకే, ఆయన సస్పెన్షన్ విషయంపై నిరసనలు ఆపేసినట్లు తెలుస్తోంది. పైగా హోలీ సందడిలో వారి నిరసనలు పట్టించుకొనేవారు కూడా ఎవరూ లేరని, అందుకే మళ్లీ అసెంబ్లీ సమావేశాల టైమ్‌లోనే నిరసనలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.అయితే బీఆర్ఎస్ దగ్గర ఉన్న మరో ఆప్షన్.. సస్పెన్షన్ అంశాన్ని రాజకీయం చెయ్యడం. దీనిపై వారు న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం కూడా ఉందని తెలుస్తోంది. అలాగే సభలో మిగతా ఎమ్మెల్యేలతో కూడా అలాగే మాట్లాడించి సస్పెండ్ అయ్యేలా వ్యూహం రచిస్తుందా? లేదా అక్కడితో ఆ మ్యాటర్ వదిలేస్తుందా అనేది చూడాలి. అయితే, ఈ విషయాన్ని అక్కడితో వదిలేస్తే జగదీశ్ రెడ్డి తప్పు చేశారని బీఆర్ఎస్ అంగీకరించినట్లు అవుతుంది. ఈ నేపథ్యంలో ఆయన మాటల గురించి కాకుండా.. కేవలం సస్పెన్షన్ విషయాన్నే హైలెట్ చేస్తూ నిరసనలకు దిగే అవకాశం ఉంది. మరి దీనిపై కేసీఆర్ వ్యూహం ఏ విధంగా ఉంటుందో చూడాలి. సస్పెన్షన్‌పై నిరసన? లేదా సైలెన్సా అనేది చూడాల్సి ఉంది.

# రాములమ్మ దూకుడు షురూ



**హైదరాబాద్ :** రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు వుండరు. ప్రస్తుత రాజకీయాల్లో ఎవరు, ఎప్పుడు ఏ పార్టీ వైపు మారుతారో చెప్పడం కష్టమే. అలా ఉన్నాయి రాజకీయాలు కూడా. కేవలం తెలుగు రాష్ట్రాలకు మాత్రమే పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. కాకపోతే తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి.తెలంగాణ కాంగ్రెస్‌లో ఫైర్ బ్రాండ్ విజయశాంతి. దాదాపు 15 ఏళ్ల తర్వాత ఆమె పదవి అందుకున్నారు. అంతకుముందు టీఆర్ఎస్ తరపున మెదక్ నుంచి ఎంపీగా గెలుపొందారు. మారిన రాజకీయాల నేపథ్యంలో గత ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో అడుగుపెట్టారు. స్టార్ క్యాంపెయిన్‌గా చాలా నియోజకవర్గాలను తిరిగారు. ఎమ్మెల్యే కోటాలో ఆమెకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చింది కాంగ్రెస్.రాములమ్మ సేవలు ఎమ్మెల్సీగా కాకుండా మరింత విస్తృతం చేయాలని పార్టీ పెద్దలు ఆలోచన చేస్తున్నారట. ఈ క్రమంలో విజయశాంతికి హైకమాండ్ కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు ఓ వార్త హంగామా చేస్తోంది. రేవంత్ కేబినెట్‌లో చోటు కల్పించబోతున్నట్టు తెలుస్తోంది. కేబినెట్‌లోకి తీసుకున్న తర్వాత ఆమెకి ఏ పదవి ఇస్తారనే దానిపై రకరకాలుగా ప్రచారం సాగుతోంది.రేవంత్ కేబినెట్‌లో దాదాపు ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఏడాదిగా వాటిని భర్తీ చేస్తారని ప్రచారం సాగింది. ఇప్పటివరకు పెండింగ్‌లో పడుతూ వస్తోంది. కేబినెట్ విస్తరణలో రాములమ్మతోపాటు మిగతా నేతలకు పదవులు ఇస్తారని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విజయశాంతికి మంత్రి పదవిని ఇవ్వడం ద్వారా పార్టీకి అడ్వాంటేజ్ అవుతుందని హైకమాండ్ లెక్కలు వేస్తోంది.ఏకగ్రీవంగా విజయశాంతి ఎన్నికైనట్టు ప్రకటించగానే గురువారం సాయంత్రం మీడియా ముందుకు వచ్చేశారు విజయశాంతి. బీజేపీతోపాటు బీఆర్ఎస్‌పై ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ ఏం చేసింది.. గతంలో కేసీఆర్ ఏమి చేశారు? మొత్తం గుట్టు విప్పి బయటపెట్టారు. ఈ రెండు పార్టీలకు తాను సేవలు అందించానని, సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే పార్టీ నుంచి బయటకు రావాల్సి వచ్చిందన్నారు. తాను ఎమ్మెల్సీ అయినందుకు ఎందుకు బాధపడుతున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు.ప్రస్తుతం రాములమ్మ వ్యవహారశైలిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జాగ్రత్తగా గమనిస్తున్నారు. ఆమె మాట్లాడిన ప్రతీ మాటను గమనిస్తున్నారు. గతంలో జరిగిన విషయాలు ఆమె బయట పెట్టడంతో ప్రస్తుతానికి ఆ పార్టీ నేతలు నోరు మెదపలేదు. ఎందుకంటే గతంలో ఏం జరిగిందో ఇప్పుడున్న నేతల్లో కొంతమంది మాత్రమే తెలుసు.అసెంబ్లీ సమావేశాల తర్వాత పార్టీ నేతలతో సమావేశం కావాలని నిర్ణయించారట కేసీఆర్. దీనిపై ఆ పార్టీ నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది. విజయశాంతికి ఏ విధంగా చెక్ పెట్టాలని దానిపై వ్యూహ రచన చేస్తున్నారట. ఆమెని కంట్రోల్ చేయకుంటే పార్టీకి ఇబ్బందులు తప్పవని అంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాది సీఎం రేవంత్‌రెడ్డి దూకుడుగా వెళ్లారు. సెకండ్ ఇయర్ రాములమ్మ వంతు కానుంది. జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నారు కారు పార్టీ నేతలు. ఈమెని ఎదుర్కోవడం అంత ఈజీ కాదన్న రీసౌండ్ కారు పార్టీలో అప్పుడే మొదలైపోయింది. మొత్తానికి రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి.

# సన్నాఫ్ లీడర్స్... రాజకీయాలు




**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు ఒక విషయాన్ని మాత్రం స్పష్టం చేశాయి. పార్టీ అధినేతల మాట కన్నా వారి కుమారుల మాటే చెల్లుబాటు అయినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ నుంచి ముగ్గురిని ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపిక చేశారు. అలాగే తెలంగాణలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికలోనూ అదే జరిగిందంటున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధినేత కేటీఆర్ మాట నెగ్గిందని చెబుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరు యువనేతలు ఇప్పుడు పార్టీలను శాసిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వంలో కీలకంగానూ వ్యవహరించారు.ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో లోకేశ్, కేటీఆర్ లు తండ్రుల నిర్ణయాలను కాకుండా తాము అనుకున్న వారికే ఎమ్మెల్సీ టిక్కెట్లు తెప్పించుకోవడంలో సక్సెస్ అయ్యారు.ఆంధ్రప్రదేశ్ లో మూడు ఎమ్మెల్సీ పోస్టులకు కాను తెలుగుదేశం పార్టీలో ముప్ఫయి మంది వరకూ పోటీ పడ్డారు. అందులో సీనియర్ నేతలున్నారు. గత ఎన్నికల్లో పార్టీ నిర్ణయాన్ని శిరసావహసించి టిక్కెట్లు రాకపోయినా పార్టీ విజయం కోసం పనిచేసిన వారు కూడా ఉన్నారు. దేవినేని ఉమామహేశ్వరరావు, వర్మ, వంగవీటి రాధా ఇలా చెప్పుకుంటూ పోతే లిస్ట్ చాంతాడంత ఉంది. అయితే చివరకు ఎమ్మెల్సీగా నిన్న మొన్నటి వరకూ ఉన్న బీటీ నాయుడుకు తిరిగి పదవి రెన్యువల్ చేశారు. అయితే నెల్లూరు జిల్లాకు చెందిన బీద రవిచంద్ర, శ్రీకాకుళం జిల్లాకు చెందిన కావలి గ్రీష్మ పేర్లుతెరపైకి రావడం వెనక లోకేశ్ ఉన్నారని పార్టీలో చెబుతున్నారు. బీద రవిచంద్ర తొలినుంచి పార్టీకి మద్దతుదారుగా ఉండటం, లోకేశ్ కు సన్నిహితుడిగా ముద్రపడటం వంటివి బలమయ్యాయి. గ్రీష్మ కూడా మహానాడులో చేసిన ప్రసంగం కూడా ఆమెకు పదవి తెచ్చిపెట్టాయంటున్నారు. ఇక తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక విషయంలోనూ ఇదే జరిగిందంటున్నారు. పార్టీలో కేసీఆర్ నిర్ణయాలకు తిరుగుండదు. అయితే ఎమ్మెల్సీ ఎంపికలో కేటీఆర్ తన మాట చెల్లాల్సిందేనని పట్టుబట్టారని తెలిసింది. తమకున్న బలాన్ని బట్టి ఒకే ఒక స్థానం దక్కుతుంది. అయితే మహమూద్ ఆలి, సత్యవతి రాథోడ్ పేర్లను కేసీఆర్ పరిశీలించారు. రెండు సామాజికవర్గాలు బలమైనవి కావడంతో వారిలో ఒకరికి ఇవ్వాలని డిసైడ్ అయ్యారని తెలిసింది. ఈ విషయాన్ని బయటకు కూడా చెప్పారట. అయితే కేటీఆర్ మాత్రం తన సన్నిహితుడు దాసోజు శ్రావణ్ కు ఎమ్మెల్సీ టిక్కెట్ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టి మరీ తెప్పించుకున్నారని తెలిసింది. దాసోజు శ్రావణ్ పేరును గతంలో గవర్నర్ తిరస్కరించడంతో ఆయనకు ఎమ్మెల్సీ పదవి దక్కలేదు. దీంతో శ్రావణ్ కు ఇవ్వాల్సిందేనని గట్టిగా కేటీఆర్ కూర్చుని మరీ తన సన్నిహితుడికి టిక్కెట్ తెప్పించుకోవడంలో సక్సెస్ అయ్యారు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీల్లో తనయుల ప్రభావం ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో జరిగిందంటున్నారు.


### తెలంగాణలో డీ లిమిటేషన్ సెగలు

**హైదరాబాద్ :** డీలిమిటేషన్‌పై దక్షిణాది జంగ్ సైరన్ మోగిస్తున్న వేళ.. తెలంగాణకు కూడా ఈ సెగలు తాకాయి. డీలిమిటేషన్ పై అఖిలపక్షం నిర్వహిస్తామని అధికార కాంగ్రెస్ అంటుంది. 22న స్టాలిన్ భేటీ కంటే ముందే తెలంగాణలో అఖిలపక్ష భేటీ ఉంటుందన్నారు సీఎం రేవంత్. కానీ.. మీటింగ్ ఎప్పుడు ఉంటుందో ప్రకటించలేదు. అయితే.. కాంగ్రెస్ నిర్వహించే అఖిలపక్ష భేటీకి తాము దూరంగా ఉంటామన్నాయి బీఆర్ఎస్, బీజేపీ. అంతేకాదు సర్కార్‌పైనే రివర్స్ ఎటాక్ చేస్తున్నాయి. తమిళ రాజకీయ ట్రాప్‌లో పడ్డారని విమర్శలు గుప్పిస్తున్నాయి.డీలిమిటేషన్ అనేది అసలు చర్చించే అంశమే కాదు.. అఖిలపక్షం పేరుతో అనవసర రాద్ధాంతం ఎందుకని ప్రశ్నిస్తోంది కమలం పార్టీ. 2026 తర్వాత పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజారిటీతో రాజ్యాంగ సవరణ జరిగిన తర్వాత.. అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని బీజేపీ చెప్తుంది. కేంద్రంపై డీఎంకే విష ప్రచారం చేస్తుంటే.. దానికి కాంగ్రెస్ జత అయ్యిందన్నారు బీజేపీ ఎంపీ లక్ష్మణ్.లేని అంశంపై అఖిలపక్ష సమావేశం ఎందుకు అని ప్రశ్నించారు ఎంపీ లక్ష్మణ్. ముందు ఆరు గ్యారంటీలపై అఖిలపక్ష సమావేశం పెట్టాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలపై అఖిలపక్షానికి బీఆర్ఎస్ కూడా డిమాండ్ చేయాలన్నారు లక్ష్మణ్.ఇటీవల కూడా కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం అఖిలపక్షం నిర్వహించింది తెలంగాణ ప్రభుత్వం. కానీ.. రకరకాల రాజకీయ, రాజకీయేతర కారణాలు చూపుతూ రెండు ప్రధాన పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్ ఆల్ పార్టీ మీటింగ్‌కు డుమ్మా కొట్టాయి. ఇప్పుడు కూడా అఖిలపక్షానికి వెళ్లేది లేదని తెగేసి చెప్పాయి. మొన్నటి ఆల్ పార్టీ మీటింగ్‌కు మజ్లిస్ నుంచి అసదుద్దీన్ తప్పిస్తే.. విపక్ష ఎంపీ ఒక్కరు కూడా హాజరు కాలేదు. ఇప్పుడు డీలిమిటేషన్ పేరుతో.. మళ్లీ మరో అఖిలపక్షానికి రెడీ అయింది కాంగ్రెస్. మరి ఈ సమావేశానికి ఎవరు హాజరవుతారు, ఎప్పుడు నిర్వహిస్తారన్నది.. హాట్ టాపిక్‌గా మారింది.

### భారీగా పెరిగిన భూముల రేట్లు

**వరంగల్ :** వరంగల్ జిల్లా మామునూరులో విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయమై కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తన అధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రకటించారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, పౌర విమానయాన శాఖలు, అలాగే జీఎంఆర్ సంస్థ మధ్య ఎన్నో చర్చలు జరిగాయి. ముందుగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం నిర్మించకూడదని జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉన్నప్పటికీ.. కేంద్రం, రాష్ట్రం జీఎంఆర్ సంస్థను ఒప్పించి మామునూరులో విమానాశ్రయ నిర్మాణం చేపట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ నిర్ణయంతో పాటు.. మామునూరు నుంచి వర్దన్నపేట, ఐనవోలు మండలాల వరకు.. అలాగే కాజీపేట మండలంలోని ఉర్సుగుట్ట నుంచి భట్టుపల్లి ప్రాంతం వరకు రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు మరింత గణనీయంగా పెరిగాయి. ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్, భూ సేకరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో భూముల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ముఖ్యంగా.. మామునూరు ప్రధాన రహదారికి అనుసంధానమయ్యే ప్రాంతాల్లో భూముల ధరలు గజానికి రూ.10,000 నుంచి రూ.11,000 మధ్య ఉంటే, ప్రస్తుతం ఆ ధరలు గజానికి రూ.22,000 నుంచి రూ.25,000 దాకా పెరిగాయి. వరంగల్ నుంచి ఖమ్మం వెళ్లే ప్రాంతంలో ఎకరం భూమి దాదాపు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల మధ్య పలుకుతుండటం గమనార్హం.మామునూరు విమానాశ్రయం నిర్మాణంతో పాటు.. ఈ ప్రాంతంలో భవిష్యత్‌లో భూసేకరణ కార్యక్రమాలు కూడా వ్యాపార ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అయితే.. గత మూడు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ కోసం నోటిఫికేషన్లు జారీ చేసి.. రూ.205 కోట్ల కేటాయింపులు చేసిన తర్వాత.. ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ మార్కెట్ మరింత వేగంగా అభివృద్ధి చెందినట్లు పలు రిపోర్టులు చెబుతున్నాయి.మామునూరు విమానాశ్రయ చరిత్రను మాట్లాడితే.. 1930లో నిజాం హయాంలో నిర్మించబడిన ఈ విమానాశ్రయం.. వివిధ కారణాలతో 1980లో మూతపడింది. నిజాం కాలంలో 1,875 ఎకరాలు కేటాయించిన ఈ భూములలో.. తాజాగా 253 ఎకరాలు అదనంగా అవసరమవుతుందని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ విమానాశ్రయ ఏర్పాటుతో, మామునూరు మరియు దాని పరిసర ప్రాంతాలలో కనెక్టివిటీ పెరగడం మాత్రమే కాకుండా, పెద్ద పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఈ ప్రాంతానికి రాగలవు. దాంతో.. ఇక్కడ సాంకేతిక, వాణిజ్య, ఆర్థిక రంగాల్లో భారీ మార్పులు రావడం ఖాయం. ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత, మామునూరు ప్రాంతం ఆదాయాన్ని పెంచుకోవడం, ఆదాయ మార్గాలు విస్తరించడం, అలాగే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రేరణ కాబోతుంది. ఇది కాకుండా.. భవిష్యత్‌లో పరిశ్రమలు, సాంకేతిక కేంద్రాలు, అలాగే ఎగుమతులు, దిగుమతులు కూడా పెరిగి.. ఇక్కడ వ్యాపార వాతావరణం మరింత పోటీగా మారనున్నాయి.

### భద్రాద్రి అధ్యయనోత్సవాలకు ఏర్పాట్లు



**ఖమ్మం :** దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం బ్రహ్మో?త్సవాలకు సిద్ధమవుతోంది. ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 12 వరకు శ్రీరామ నవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఉత్సవాల వివరాలను ఆలయ ఈవో రమాదేవి విడుదల చేశారు. ఈ నెల 30న ఉగాది పర్వదినం సందర్భంగా పంచాంగ శ్రవణం, అంకురార్పణ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదేరోజు కల్పవృక్ష వాహనంలో స్వామివారికి ప్రత్యేక సేవ నిర్వహిస్తారు.మార్చి 31న తిరువీధి సేవ, ఏప్రిల్ 1న కూడా తిరువీధి సేవ కొనసాగిస్తామన్నారు. ఏప్రిల్ 2న గరుడ పటలేఖనం, 3న గరుడాధివాసం, 4న అగ్నిప్రతిష్ఠ, భేరీపూజ, దేవతాహ్వానం, హనుమంత వాహన సేవ ఉంటుందని ఈవో రమాదేవి చెప్పారు. 5న ఎదుర్కోలు వేడుక నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఏప్రిల్ 6న శ్రీరామనవమి సందర్భంగా మిథిలా మండపంలో కన్నుల పండువగా సీతారామ కల్యాణం ఉంటుందని అన్నారు. అదే రోజున భక్తులు శ్రీరామ దీక్షలు తీసుకుంటారన్నారు. ఇక కల్యాణం మరుసటి రోజు అంటే 7న మహా పట్టాభిషేకం, రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 8న సదస్యం, 9న తెప్పోత్సవం, చోరోత్సవం, 10న ఊంజల్ సేవ, 11న వసంతోత్సవం, 12న చక్రతీర్థం, పుష్పయాగంతో రామయ్య బ్రహ్మోత్సవాలకు పూర్ణాహుతి పలకనున్నట్లు ఈవో రమాదేవి వెల్లడించారు.రామయ్య బ్రహ్మో?త్సవాల నేపథ్యంలో మార్చి నెల 30 నుంచి ఏప్రిల్ 12 వరకు నిత్య కల్యాణాలు ఉండవని ఈవో రమాదేవి ప్రకటించారు. మార్చి 30 నుంచి వచ్చే నెల 21 వరకు స్వామివారికి పవళింపు సేవలు కూడా ఉండవన్నారు. మే 3న భక్తులు శ్రీరామ దీక్షలను విరమిస్తారని చెప్పారు. అదే రోజున రథోత్సవం నిర్వహించున్నట్లు తెలిపారు. మే 4న సీతారామ పట్టాభిషేకం ఉంటుందని.. బ్రహ్మోత్సవాల తరుణంలో సంధ్యా హారతి వేడుక కూడా ఉండదన్నారు. ప్రతి రోజు తిరువీధి సేవలు ఉంటాయని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఆలయ పరిసరాల్లో 3.78 లక్షల ఎస్ఎఫ్‌టీ సామర్థ్యంతో తాత్కాలిక వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఏడు చోట్ల 60 తలంబ్రాల కౌంటర్లు, 5 చోట్ల 19 ప్రసాదాల కౌంటర్లను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. 2 వేల మంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ ఈవో వెల్లడించారు.

# వీళ్లు పనసపండును ఎట్టి పరిస్థితుల్లో తినకూడదు!



వేసవి రాగానే మనకు ముందుగా గుర్తొచ్చే ఫలాల్లో పనసపండు ఒకటి. ఇది రుచికరంగా ఉండటంతో పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఇష్టంగా తింటారు. పనసపండులో అనేక పోషకాలు ఉంటాయి. అయితే కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీన్ని తినకూడదు. పనసపండులో విటమిన్ ూా, జ, పొటాషియం, మగ్నీషియం, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరానికి పోషకాలను అందించి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కానీ అందరికీ పనసపండు నప్పదు. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీన్ని తినకూడదు అంటున్నారు వైద్య నిపుణులు. పనసపండులో పొటాషియం అధికంగా ఉండటంతో కిడ్నీ సమస్యలు ఉన్నవారికి ఇది మంచిది కాదు. పొటాషియం అధికంగా ఉండటంతో కిడ్నీల పనితీరును దెబ్బతీసే ప్రమాదం ఉంది. కాబట్టి కిడ్నీ సమస్యలున్నవారు దీన్ని తినకుండా ఉండటం మంచిది. కొంతమందికి పనసపండు తిన్న వెంటనే చర్మం మీద దద్దుర్లు, గజ్జి, శ్వాస సంబంధిత ఇబ్బందులు రావచ్చు. అలాంటి వారిని ఇది ఎక్కువగా ప్రభావితం చేయవచ్చు. అందుకే అలెర్జీ సమస్యలున్న వారు దీనిని తినకూడదు. షుగర్ పేషెంట్లు పనసపండును ఎక్కువగా తినకూడదు. దీనిలో సహజమైన చక్కెర అధికంగా ఉండటంతో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది. షుగర్ లెవెల్స్ అదుపులో లేకపోతే ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. కొన్ని రకాల శస్త్రచికిత్సలు చేసుకున్న తర్వాత పనసపండును తినకూడదు. ఇది జీర్ణ సమస్యలను పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కడుపు సమస్యలు, గ్యాస్, ఉబ్బరం వంటి ఇబ్బందులు రావచ్చు. కాబట్టి వైద్యుల సూచన మేరకే తీసుకోవడం మంచిది. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు పనసపండును ఎక్కువగా తినకూడదు. ఇది కొందరిలో జీర్ణ సమస్యలను కలిగించవచ్చు. హార్మోన్ల అసమతుల్యతను కలిగించవచ్చు. కనుక తినాలంటే తప్పకుండా డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. పనసపండు రుచికరమైనదే కాకుండా శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. అయితే కొందరికి ఇది హానికరం కావచ్చు. పై చెప్పిన ఆరోగ్య సమస్యలున్నవారు పనసపండును తినే ముందు ఒకసారి వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

# ఏ విటమిన్ల లోపం ఉంటే మన శరీరంలో ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలుసా?



మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, రోగాలు రాకుండా చూడడంలో విటమిన్లు ముఖ్య పాత్రను పోషిస్తాయి. విటమిన్లు అంటే ఎ, బి, సి, డి, ఇ, కె లను విటమిన్లు అంటారు. బి విటమిన్లు చాలా రకాలు ఉన్నాయి. విటమిన్లు మన శరీరంలో లోపిస్తే అనేక అనారోగ్య సమస్యలు కలుగుతాయి. మన శరీరం పలు సంకేతాలను తెలియజేస్తుంది. విటమిన్ ఎ లోపం గనక ఉంటే కంటి చూపు తగ్గుతుందని అనుకుంటారు. కానీ ఈ విటమిన్ లోపిస్తే రోగ నిరోధక శక్తి కూడా తగ్గిపోతుంది. అలాగే చర్మం కళను కోల్పోతుంది. విపరీతంగా మొటిమలు వస్తుంటాయి. క్యాన్సర్ కణాలు వృద్ధి చెందుతాయి. మహిళల్లో విటమిన్ ఎ లోపం ఉంటే హార్మోన్ల సమస్యలు వస్తాయి. నాడీ మండల వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. గుండె పోటు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

**బి విటమిన్లు లోపిస్తే..**

బి విటమిన్లు లోపిస్తే తీవ్రమైన అలసట ఉంటుంది. చిన్న పని చేసినా విపరీతంగా అలసిపోయినట్లు ఫీలవుతారు. శరీరంలో శక్తి లేనట్లు అనిపిస్తుంది. నీరసంగా ఉంటుంది. వృద్ధాప్యంలో వచ్చే కీళ్ల నొప్పులు త్వరగా వచ్చేస్తాయి. రక్తం తగ్గుతుంది. పురుషుల్లో బి విటమిన్ల లోపం ఉంటే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఇక విటమిన్ బి12 లోపిస్తే రక్తహీనత అధికమవుతుంది. రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. తలనొప్పి పెరుగుతుంది. గుండె వేగంగా కొట్టుకుంటుంది. మలబద్ధకం వస్తుంది. చర్మం పాలిపోయినట్లు అనిపిస్తుంది. పిల్లల్లో అయితే ఎదుగుదల లోపం వస్తుంది.

**విటమిన్ సి అయితే..**

విటమిన్ సి లోపిస్తే పిల్లల్లో ఎదుగుదల లోపం వస్తుంది. రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. చర్మం పాలిపోయి పొడిబారుతుంది. చర్మంపై మచ్చలు, మొటిమలు వస్తాయి. దంతాలు, చిగుళ్ల బలహీనంగా మారినట్లు అనిపిస్తాయి. రక్తస్రావం కూడా జరుగుతుంది. అనవసరంగా ప్రతి విషయానికి చిరాకు పడుతుంటారు. కోపం వస్తుంటుంది. ఇవన్నీ విటమిన్ సి లోపం ఉందని చెప్పేందుకు లక్షణాలే. విటమిన్ సి లోపం ఉంటే కండరాలు కూడా బలహీనంగా మారి నొప్పులు వస్తుంటాయి. విటమిన్ సి మనకు మాత్రల రూపంలోనూ లభిస్తుంది. కానీ అలా తీసుకోవడం కంటే ఆహారాలను తింటేనే మంచిది.

**విటమిన్ డి లోపిస్తే..**

విటమిన్ డి లోపిస్తే ఎముకలు బలహీనంగా మారిపోతాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు వస్తాయి. ఎముకలు పెళుసుగా మారి త్వరగా విరిగిపోయే అవకాశాలు ఉంటాయి. పిల్లల్లో అయితే ఎదుగుదల లోపం ఉంటుంది. రోగ నిరోధక శక్తి కూడా తగ్గుతుంది. విటమిన్ డి లోపం వల్ల స్త్రీ, పురుషుల్లో గుండె జబ్బులు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. అలాగే విటమిన్ కె లోపిస్తే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టదు. దీంతో తీవ్ర రక్త స్రావం అయ్యే ప్రమాదం ఉంటుంది. అలాగే ఎముకలు బలహీనంగా కూడా మారుతాయి. ఇక ఇటమిన్ ఇ లోపిస్తే చర్మం పొడి బారి అంద విహీనంగా మారుతుంది. క్యాన్సర్ కణాలు వృద్ధి చెందుతాయి. పురుషుల్లో వ్యంధత్వం వస్తుంది. శృంగారం పట్ల ఆసక్తి తగ్గుతుంది. ఇలా ఆయా విటమిన్లు లోపిస్తే పలు లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గుర్తించి ఏ విటమిన్ల లోపం ఉందో తెలుసుకుంటే దాన్ని ఆహారం ద్వారా తగ్గించవచ్చు.

# రోజూ గుప్పెడు పుట్నాల పప్పు తింటే..



శనగల్ని వేయించి పుట్నాలపప్పు తయారు చేస్తారు. ఇందులో పోషకాలు పుష్కలంగా నిండి ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలని అందిస్తాయి. కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి. వాస్తవానికి శనగలు ఆరోగ్యానికి ఎంత మంచివో.. పుట్నాల పప్పు కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలనిస్తుంది. పుట్నాలపప్పులో పోషకాలు పుష్కలంగా నిండి ఉంటాయి. ఇందులో ఫైబర్, ప్రోటీన్స్ సమృద్ధిగా నిండి ఉంటాయి. ఇవి జీర్ణమవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి, చాలా సేపటి వరకు కడుపు నిండిన భావనతో త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. పుట్నాల పప్పు తినటం వల్ల జీర్ణ సమస్యలు తగ్గడం, బరువు తగ్గడం దగ్గర్నుంచి అనేక సమస్యల్ని దూరం చేస్తాయి. పుట్నాలపప్పులో పాస్ఫరస్ ఎక్కువగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల బీపి కంట్రోల్ అవుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఎక్కువగా పాస్ఫరస్ తీసుకుంటే మీ బాడీలో రక్తపోటు తగ్గేందుకు హెల్ప్ అవుతుంది. బాడీలో జరిగే జీవ ప్రక్రియలలో పాస్ఫరస్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ పుట్నాల పప్పులో సెలీనియం ఎక్కువగా ఉంటుంది. ఇది పవర్‌ఫుల్ ఆక్సీకరణ కారకంగా పనిచేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల %ఇచీూ% నష్టం తగ్గుతుంది. ఇమ్యూనిటీ బలంగా మారేందుకు సెలీనియం పాత్ర కూడా కీలకమైనదే. అనేక రకాల క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా దోహదం చేస్తుంది. పుట్నాలపప్పు షుగర్ ఉన్నవారికి కూడా చాలా మంచిది. ఇది గ్లూకోజ్ హెచ్చుతగ్గుల్ని సరిచేస్తుంది. షుగర్ లెవల్స్ ఒక్కసారిగా తగ్గకుండా చూస్తుంది. ఈ సమస్య నుంచి మనల్ని మనం కాపాడుకునేలా చేస్తుంది. పుట్నాలపప్పులో ఉండే పోషకాలు గుండె జబ్బుల్ని దూరం చేస్తాయి. వీటిని రెగ్యులర్‌గా తింటే గుండె జబ్బుల ప్రమాదం తగ్గేందుకు హెల్ప్ చేస్తుంది. ఇమ్యూనిటీని పెంచేందుకు హెల్ప్ చేస్తుంది. పుట్నాల పప్పులో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. దీంతో ఉబ్బరం, మలబద్ధకం వంటివి తగ్గుతాయి. ప్రేగు కదలికలు ఈజీగా మారతాయి. రెగ్యులర్‌గా కడుపు సంబంధిత సమస్యలతో బాధపడేవారు ఈ పుట్నాలపప్పుని తింటే చాలా వరకూ సమస్య తగ్గుతుంది. మలబద్ధకం తగ్గుతుంది.

# బిజినెస్

# తక్కువ ధరలో ఎక్కువ మైలేజ్ ఇచ్చే బైకులు



భారతదేశంలో లెక్కకు మించిన బైకులు అమ్మకానికి ఉన్నాయి. అయితే చాలామంది సరసమైన, ఎక్కువ మైలేజ్ ఇచ్చే బైకులను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతారు. ఈ కథనంలో ఇండియన్ మార్కెట్లోని టాప్ 5 చీప్ అండ్ బెస్ట్ బైకులు గురించి తెలుసుకుందాం.

**హీరో హెచ్ఎఫ్ 100**

ఇండియన్ మార్కెట్లో అత్యంత సరసమైన బైకుల జాబితాలో చెప్పుకోదగ్గ మోడల్ 'హీరో హెచ్ఎఫ్ 100'. దీని ధర రూ. 59,018 (ఎక్స్ షోరూమ్). సింపుల్ డిజైన్, లేటెస్ట్ ఫీచర్స్ కలిగిన ఈ బైక్ 65 కిమీ / లీ మైలేజ్ అందిస్తుంది. మల్టిపుల్ వేరియంట్లలో లభించే ఈ బైక్.. 97.2 సీసీ ఇంజిన్ ద్వారా.. అత్యుత్తమ పనితీరును అందిస్తుంది.

**టీవీఎస్ స్పోర్ట్**

తక్కువ ధరలో లభించే బైకుల జాబితాలో మరో మోడల్.. టీవీఎస్ స్పోర్ట్. దీని ధర రూ. 59,881 (ఎక్స్ షోరూమ్). 109.7 సీసీ ఇంజిన్ కలిగిన ఈ బైక్ 80 కిమీ / లీ మైలేజ్ అందిస్తుంది. ఈ బైక్ ఫ్యూయెల్ ట్యాంక్ కెపాసిటీ 10 లీటర్లు కాగా.. దీని బరువు 112 కేజీలు మాత్రమే.

**హీరో హెచ్ఎఫ్ డీలక్స్**

రూ. 59,998 (ఎక్స్ షోరూమ్) వద్ద లభించే హీరో హెచ్ఎఫ్ డీలక్స్ కూడా సరసమైన బైకుల జాబితాలో ఒకటి. ఇది 65 కిమీ మైలేజ్ అందిస్తుంది. 4 స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్ కలిగిన ఈ బైక్ 97.2 సీసీ ఇంజిన్ పొందుతుంది. కాబట్టి మంచి పనితీరును అందిస్తుంది.

**హోండా షైన్**

ఇండియన్ మార్కెట్లో ఎక్కువమంది కొనుగోలు చేసిన బైక్ ఈ హోండా షైన్. దీని ప్రారంభ ధర రూ. 66,900 మాత్రమే. ఇందులో 123.94 సీసీ ఇంజిన్ 55 కిమీ / లీ మైలేజ్ అందిస్తుంది. దీని ఫ్యూయెక్ ట్యాంక్ కెపాసిటీ 10.5 లీటర్లు. ఇంజిన్ 5 స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్ ఆప్షన్ పొందుతుంది.

**టీవీఎస్ రేడియన్ :** మన జాబితాలో చివరి బైక్.. ఎక్కువ మైలేజ్ ఇచ్చే.. సరసమైన బైక్ టీవీఎస్ రేడియన్. దీని ప్రారంభ ధర రూ. 70720 (ఎక్స్ షోరూమ్). ఇది 62 కిమీ / లీ మైలేజ్ అందిస్తుంది. ఈ బైక్ ఫ్యూయెల్ ట్యాంక్ కెపాసిటీ 10 లీటర్లు మాత్రమే. ఇంజిన్ 4 స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్ ఆప్షన్ పొందుతుంది.

## భారీగా పెరిగిన భారత్ ఫారెక్స్ నిలువలు.. వెల్లడించిన ఆర్‌బీఐ డేటా..!



భారతదేశ ఫారెక్స్ నిలువలు భారీగా పెరిగాయి. గతవారం ఫారెక్స్ నిల్వలు 15.267 బిలియన్లు పెరిగాయని రిజర్వ్ బ్యాంక్ డేటా పేర్కొంది. దాంతో దేశం మొత్తం విదేశీ మారక ద్రవ్య నిలువలు 653.966 బిలియన్లకు చేరాయి. గత మూడేళ్లలో ఒక వారంలో అత్యధికంగా పెరగడం ఇదే తొలిసారి. దాదాపు నాలుగు నెలలుగా విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గుతూ వస్తున్నాయి. ఇటీవల 11 నెలల కనిష్ఠానికి చేరుకున్నది. ఆ తర్వాత హెచ్చుతగ్గులు నమోదయ్యాయి. గత సంవత్సరం సెప్టెంబర్ మొదటల్లో భారతదేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి 704.89 బిలియన్ డాలర్లకు చేరాయి. అప్పటి నుంచి ఫారెక్స్ నిలువలు వరుసగా తగ్గుతూ వచ్చాయి. ప్రస్తుతం గరిష్ఠ స్థాయితో పోలిస్తే 7శాతం తక్కువగా ఉన్నాయి. రూపాయి పతనం నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ జోక్యం వల్లే విదేశీ మారక ద్రవ్యం నిలువలు తగ్గడానికి కారణమని భావిస్తున్నారు. యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి ఇప్పుడు ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరుకుంది. విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో అతిపెద్ద భాగమైన.. భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు (%ఖీజూా%) 557.282 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బీఐ డేటా పేర్కొంది. ఈ డేటా ప్రకారం.. ప్రస్తుతం బంగారు నిల్వలు 74.325 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న నిలువలు దాదాపు 10 నుంచి 11 నెలల అంచనా వేసిన దిగుమతులకు సరిపోతాయని అంచనా. 2023లో భారత్ విదేశీ మారక ద్రవ్య నిల్వులకు దాదాపు 58 బిలియన్లు పెంచగా.. 2022లో 71 బిలియన్లు తగ్గాయి. 2024లో 20 బిలియన్లకుపైగా పెరిగాయి.

## ఇండస్‌ఇండ్ పరిస్థితి మెరుగ్గానే

ముంబై, : ప్రైవేట్ రంగ బ్యాం కుల్లో ఒకటైన ఇండస్‌ఇండ్ బ్యాంక్ లెక్కల్లో వచ్చిన రూ.2,100 కోట్ల తేడాపై రిజర్వు బ్యాంక్ దృష్టి సారించింది. బ్యాంక్ ఆర్థిక పరిస్థితి నిరాశాజనకంగా ఉన్నదని మార్కెట్లో గుప్పుమన్న వార్తలపై సెంట్రల్ బ్యాంక్ స్పందించింది. బ్యాంక్ ఆర్థిక పరిస్థితికి వచ్చిన ధోకా ఏమీ లేదని, డిపాజిటర్లు, ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చింది. ప్రస్తుతం బ్యాంక్‌లో నెలకొన్న పరిస్థితులను సమీక్షించడానికి, అకౌంటింగ్ తప్పిదాలపై వాస్తవ పరిస్థితులను త్వరగా అంచనావేయడానికి ఇప్పటికే బ్యాంక్ ప్రత్యేకంగా ఆడిట్ బృందాన్ని నియమించినట్లు ఆర్బీఐ పేర్కొంది. ఈ ప్రత్యేక ఆడిట్ బృందం ఈ నెల చివర్లో లేదా వచ్చే నెల తొలివారంలో తన నివేదికను సమర్పించనున్నదని పేర్కొంది. ఈ నివేదిక ఆధారంగా బ్యాంక్‌పై చర్యలు తీసుకుంటామని పేర్కొం ది. ప్రస్తుతం ఖాతాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బ్యాంక్ ఆర్థిక మూలాలు దృడంగా ఉన్నాయని, క్యాపిటల్ అడక్వసీ రేషియో 16.46 శాతంగాను, ప్రొవిజన్ కవరేజ్ రేషియో 70.20 శాతంగా ఉన్నదని పేర్కొంది.

## హెూం లోన్ తీసుకోవాలని భావిస్తున్నారా.. ఇలా చేస్తే రూ.లక్ష సేవ్ చేసుకోవచ్చు..

ఇల్లు కొనుగోలు చేయడం జీవితంలో చాలామంది కల. ఇది కేవలం ఓ ఆస్తిని సంపాదించడమే కాదు. భవిష్యత్తుకు ఆర్థిక భద్రతను అందించే ఒక సురక్షితమైన పెట్టుబడి. అయితే, ఈ ప్రాసెస్‌ను మరింత సులభతరం చేసేందుకు జాయింట్ హెూమ్ లోన్ తీసుకోవడం అత్యుత్తమ మార్గమని నిపుణులు సూచిస్తున్నారు. ఈ విధానం ద్వారా దంపతులు ఎక్కువ లోన్ అర్హతను పొందడమే కాకుండా భారీగా పన్ను మినహాయింపులను కూడా దక్కించుకోగలరు. జాయింట్ హెూమ్ లోన్ అంటే ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది కలిసి తీసుకునే లోన్. సాధారణంగా దంపతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటారు. ఈ విధానంలో ఇద్దరి ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని బ్యాంకులు లోన్ మంజూరు చేస్తాయి. ఫలితంగా తక్కువ ఆదాయంతో ఒక్కరికి వచ్చే పరిమితులను అధిగమించి మెరుగైన ప్రాపర్టీ కొనుగోలు చేయడం సాధ్యమవుతుంది. అంతేకాకుండా, ఇలాంటి లోన్‌లో ఈఎంఐ భారం ఇద్దరు పంచుకునే అవకాశం ఉండటంతో ఆర్థిక ఒత్తిడి కూడా తగ్గుతుంది.



**పన్ను ప్రయోజనాలెలా..**

పన్ను ప్రయోజనాల పరంగా చూస్తే భారత ఆదాయపు పన్ను చట్టం ప్రకారం జాయింట్ హెూమ్ లోన్‌పై ఉన్న కో-బారోవర్లు పన్ను మినహాయింపులను పొందే అవకాశం ఉంటుంది. ఇందులో ముఖ్యంగా సెక్షన్ 80%జ% కింద ప్రధాన చెల్లింపుపై మినహాయింపు లభిస్తుంది. ఒకరిద్దరూ కలిపి గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు మినహాయింపును పొందగలరు. అదేవిధంగా సెక్షన్ 24%దీ% కింద ఇంటి వడ్డీ చెల్లింపుపై గరిష్టంగా రూ.2 లక్షల వరకు మినహాయింపును పొందవచ్చు. ఈ విధంగా ఇద్దరూ కలిపి వార్షికంగా రూ.7 లక్షల వరకు పన్ను ప్రయోజనం పొందే అవకాశం ఉంటుంది.

**మహిళలకు స్పెషల్..**

మహిళా రుణగ్రహీతలకు మరిన్ని ప్రత్యేక ప్రయోజనాలు ఉంటాయి. చాలా బ్యాంకులు మహిళా ప్రైమరీ బారోవర్‌గా ఉన్నప్పుడు వడ్డీ రేటును 0.05 శాతం నుంచి 0.1 శాతం వరకు తక్కువగా అందిస్తాయి. కొన్ని రాష్ట్రాల్లో మహిళలకు స్టాంప్ డ్యూటీ కూడా తక్కువగా ఉంటుంది. ఇది ఒక కుటుంబానికి అదనపు పొదుపును అందించగలదు. ఈ పన్ను మినహాయింపులను పొందడానికి ఇద్దరూ కో-బారోవర్లుగా ఉండటంతో పాటు ఆస్తిలో కో-ఒనర్స్ కూడా కావాలి. అదే సమయంలో, ఈఎంఐ చెల్లింపులో ఇద్దరి పాత్ర కూడా స్పష్టంగా ఉండాలి. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ సరైన లీగల్ డాక్యుమెంటేషన్‌ను నిర్వహించడం కూడా చాలా ముఖ్యం. ఇల్లు కొనుగోలు అనేది పెద్ద నిర్ణయం. అయితే, జాయింట్ హెూమ్ లోన్ ద్వారా దాన్ని మరింత ఆర్థిక ప్రయోజనంతో కూడినదిగా మార్చుకోవచ్చు. ఇది ఇంటి కొనుగోలు సామర్థ్యాన్ని పెంచటమే కాకుండా, భారీ పన్ను ఆదా చేయడానికి సహాయపడుతుంది. భవిష్యత్తులో ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడానికి, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడం చాలా మంచిదని చెప్పాలి.

# స్పోర్ట్స్

## టీమిండియా టెస్ట్ కెప్టెన్ ఎవరు..?

# ఇంగ్లాండ్ టూర్‌కు రోహిత్‌ను కొనసాగిస్తారా?

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను టీమిండియా సాధించింది. ప్రస్తుతం భారత్‌లో ఐపీఎల్-2025 సీజన్ సుదీర్ఘంగా కొనసాగనున్నది. ఆ తర్వాత ఇంగ్లాండ్‌లో టీమిండియా టెస్ట్ సిరీస్ కోసం పర్యటించనున్నది. ఇంగ్లాండ్ టూర్‌కు రోహిత్ శర్మ టెస్ట్ కెప్టెన్‌గా ఉంటాడా? లేదా? అన్న చర్చ సాగుతున్నది. ఇంగ్లాండ్‌తో జూన్ నుంచి మొదలయ్యే సిరీస్‌కు సైతం రోహిత్ కెప్టెన్‌గా కొనసాగే అవకాశాలున్నా యని పలు నివేదికలు పేర్కొన్నాయి. కానీ, ప్రస్తుతం సెలెక్టర్లు ఇంకా కెప్టెన్సీపై నిర్ణయం తీసుకోలేదనే వార్త వెలుగులోకి వచ్చింది. చాంపియన్స్ ట్రోఫీకి ముందు జరిగిన టెస్టు సిరీస్‌లో రోహిత్ శర్మ చెత్త ఫామ్‌తో విమర్శలు ఎదుర్కొన్నాడు. బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో సిడ్నీలో జరిగిన ఐదో టెస్టులో రోహిత్‌ను టీమ్ మేనేజ్‌మెంట్ పక్కన పెట్టింది. ఆ తర్వాత రోహిత్ టెస్ట్ క్రికెట్ భవిష్యత్‌పై వాడీవేడిగా చర్చలు సాగాయి. రోహిత్ నాయకత్వంలోనే న్యూజిలాండ్‌ను ఓడించి భారత్ ఛాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. తొమ్మిది నెలల్లోనే టీమిండియా వరుసగా రెండో ఐసీసీ టైటిల్ నెగ్గింది. చాంపియన్స్ ట్రోఫీకి ముందు 2024లో వెస్టిండిస్, అమెరికా వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ టైటిల్‌ని గెలిచింది. ప్రస్తుతం కెప్టెన్ రోహిత్ మాత్రమేనని.. కానీ, బీసీసీఐలో ఈ విషయంలో ఏకాభిప్రాయం లేదని ఓ జాతీయ మీడియా నివేదిక పేర్కొంది. ప్రస్తుతం ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ సమస్యగా మారింది. భారత యువ ఆటగాళ్లలో కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించే ఆటగాడు లేడని బీసీసీఐ భావిస్తున్నట్లుగా నివేదిక చెప్పింది. ఒత్తిడితో దుబాయిలో బరిలోకి దిగిన కెప్టెన్ రోహిత్‌కు.. ఐసీసీ టైటిల్ విజయంతో భారీ ఊరట దక్కింది. కానీ, జాతీయ సెలక్షన్ కమిటీ సవాల్‌తో కూడిన టెస్ట్ ఫార్మాట్‌ను నిర్ణయిస్తూ వన్డే ఫార్మాట్‌లో విజయాన్ని పరిశీలిస్తుందా? అనేది చర్చ నీయాంశంగా మారింది. గత ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ సైకిల్‌లో భారత జట్టు పరాజయం పాలైంది. కొత్త సైకిల్‌ను టీమిండియా.. ఇంగ్లాండ్ సిరీస్‌తో మొదలవనున్నది. ఇంగ్లాండ్ సిరీస్‌లో తొలి టెస్ట్ లీడ్స్‌లో జరుగనున్నది. సాంకేతికంగా రోహిత్ టెస్ట్ కెప్టెన్ అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. సిడ్నీలో జరిగిన చివరి టెస్ట్‌కు స్వచ్ఛందంగా తప్పుకున్నాడు. పేలవమైన ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మెన్‌తో జట్టు ఆడడం కొనసాగించలేమని వివరించే ప్రయత్నించాడు. ఆస్ట్రేలియా టెస్ట్ సిరీస్ తర్వాత.. భారత్ ఏ టెస్ట్ ఆడలేదు. దాంతో టెస్ట్ కెప్టెన్సీలో ఎలాంటి మార్పు జరుగలేదు. అలాగే, తాను టెస్టు ఆడబోనని రోహిత్ స్వయంగా చెప్పలేదు. ఇంగ్లాండ్ సిరీస్‌పై జాతీయ సెలక్షన్ కమిటీ ఇంకా నిర్ణయం తీసుకోలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఐపీఎల్ సమయంలో సెలక్షన్ కమిటీకి సెలవులు రానున్నాయి. నిర్దిష్ట వ్యూహం లేకపోతే.. నిర్దిష్ట ఆటగాన్ని దగ్గరగా చూడాలని భావిస్తే మాత్రం సెలక్షన్ కమిటీ సభ్యులు ఐపీఎల్‌లో పర్యటించరని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఐపీఎల్ ప్రారంభం తర్వాతే ఇంగ్లాండ్ సిరీస్ కోసం బ్లూప్రింట్ తయారు చేయనున్నారు. ఇందులో కోచ్ గౌతమ్ గంభీర్ నిర్ణయం ఎలా ఉంటుందనే చర్చనీయాంశంగా మారింది. టెస్టుల తర్వాత వన్డేల్లో రోహిత్ ఫామ్‌లోకి వచ్చాడు. చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో హాఫ్ సెంచరీతో అలరించాడు. మరి కోచ్ నమ్మకాన్ని పొందుతాడా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. వాస్తవానికి గంభీర్ జట్టు ప్రయోజనాలమే ముఖ్యమని భావిస్తాడు. రాబోయే మూడు నాలుగేళ్లలో బెస్ట్ టెస్ట్ జట్టును సిద్ధం చేయడంపై ఆసక్తితో ఉన్నాడు. ఈ విషయంలో ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే మాత్రం.. సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్ అంగీకరించాల్సి ఉంటుంది.



## శ్రీలంకను చిత్తు చేసిన న్యూజిలాండ్

మహిళల క్రికెట్‌లో భాగంగా శ్రీలంకతో ఇవాళ (మార్చి 16) జరిగిన టీ20 మ్యాచ్‌లో న్యూజిలాండ్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండో మ్యాచ్ ఇది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసిన న్యూజిలాండ్ శ్రీలంకను 113 పరుగులకే (20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి) పరిమితం చేసింది. న్యూజిలాండ్ బౌలర్లు బ్రీ ఇల్లింగ్, జెస్ కెర్ తలో 2 వికెట్లు పడగొట్టగా.. ఫ్లోరా డెవాన్‌షైర్, బ్రూక్ హ్యాలీడే చెరో వికెట్ దక్కించుకున్నారు. కెప్టెన్ సూజీ బేట్స్ (4-1-16-0) వికెట్ తీయకపోయినా అ?త్యంత పొదుపుగా బౌలింగ్ చేసింది. శ్రీలంక ఇన్నింగ్స్‌లో మనుడి ననయక్కార (35) టాప్ స్కోరర్‌గా నిలువగా.. చమారీ ఆటపట్టు (23), కవిశ దిల్హారి (12), నిలాక్షి డిసిల్వ (20), హర్షిత మాధవి (11) రెండంకెల స్కోర్లు చేయగలిగారు. విష్మి గౌతమ్ డకౌట్ కాగా.. సుగంధిక? కుమార్ 1 పరుగు చేసి ఔటయ్యారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్ 18.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. సుజీ బేట్స్ (47), బ్రూక్ హ్యాలీడే (46 నాటౌట్) మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌లు ఆడి న్యూజిలాండ్‌ను గెలిపించారు. న్యూజిలాండ్ ప్లేయర్స్‌లో జార్జియా ప్లిమ్మర్ 4, ఎమ్మా మెక్‌లియాడ్ 11 పరుగులకు ఔటయ్యారు. హ్యాలీడే.. ఇజ్జీ షార్ప్‌తో (8 నాటౌట్) కలిసి న్యూజిలాండ్‌ను విజయతీరాలకు చేర్పింది. ఈ గెలుపుతో న్యూజిలాండ్



మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-1తో నిలిచింది. తొలి టీ20లో శ్రీలంక న్యూజిలాండ్‌పై సంచలన విజయం సాధించింది. నిర్ణయాత్మక మూడో టీ20 మార్చి 18న డునెడిన్‌లో జరుగనుంది. కాగా, మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్‌ల కోసం శ్రీలంక న్యూజిలాండ్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో తొలుత జరిగిన వన్డే సిరీస్‌ను ఆతిథ్య న్యూజిలాండ్ 2-0 తేడాతో గెలుపొందింది.

## టైటిల్ లక్ష్యంగా బరిలోకి దిగనున్న సన్ రైజర్స్ హైదరాబాద్




గత సీజన్ లో అనూహ్యంగా ఫైనల్ కి దూసుకొచ్చి కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో పరాజయంపాలై రన్నరప్ టైటిల్ తో సరిపెట్టుకున్న సన్ రైజర్స్ హైదరాబాద్ ఈ సీజన్ లో మరింత దూకుడుగా ఆడి టైటిల్ సాధించాలని ప్రణాళిక సిద్దం చేసుకుంది. ఆరు సంవత్సరాల విరామం తర్వాత సన్ రైజర్స్ 2024లో తొలిసారి ఫైనల్‌కు చేరుకుంది. సన్ రైజర్స్ తమ మొదటి ఏడు మ్యాచ్ ల లో ఐదింటి లో విజయం సాధించి గత సీజన్ లో శుభారంభం చేసింది. చివరి దశలో మరో మూడు విజయాలు నమోదు చేసుకొని గ్రూప్ దశ చివరిలో రాజస్థాన్ రాయల్స్ తో పాటు 17 పాయింట్లతో సమంగా నిలిచింది. కానీ మెరుగైన నెట్ రన్ రేట్ తో సన్ రైజర్స్ రెండవ స్థానం పొందింది. ఆ తర్వాత క్వాలిఫైయర్ 1లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో పరాజయం చవిచూసింది. కానీ క్వాలిఫైయర్ 2లో రాజస్థాన్ రాయల్స్ ను ఓడించి ఫైనల్‌కు చేరుకుని అక్కడ మళ్ళీ నైట్ రైడర్స్ చేతిలో పరాజయం చేతిలో పరాజయం చవిచూసి రన్నర్ ఆప్ తో సర్దుకోవాల్సి వచ్చింది.

**బ్యాటింగ్ బ్యాండ్ బాజా**

గత సీజన్‌లో బ్యాటింగ్ బ్యాండ్ బాజాతో ప్రారంభించి ప్రత్యర్థులను హడలెత్తించిన సన్ రైజర్స్ ఈ ఏడాది కూడా తమ ఫార్ములా లో పెద్దగా మార్పులు చేయకపోవచ్చు. ఆస్ట్రేలియా కి చెందిన ట్రావిస్ హెడ్, భారత్ యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ల ద్వయం ప్రారంభం లో తమ విధ్వంసకర బ్యాటింగ్ తో ప్రత్యర్థులను పరుగులు పెట్టించారు. గత సీజన్ లో మూడుసార్లు 250 పరుగులు కి పైగా స్కోర్ చేసి సన్ రైజర్స్ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోరు సాధించిన జట్టుగా రికార్డును సృష్టించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పై 3 వికెట్లకు 287 పరుగులు స్కోర్ తో కొత్త రికార్డ్ ని నమోదు చేసింది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్ మరియు నితీష్ కుమార్ రెడ్డి ఇప్పటికీ లైనప్‌లో ఉండటంతో మరియు వేలంలో ఇషాన్ కిషన్‌ను చేర్చడంతో, సన్ రైజర్స్ హైదరాబాద్ తన పంథాను మార్చుకునే అవకాశం లేదు. ఈ సీజన్లో కూడా సన్ రైజర్స్ యొక్క టాప్ ఐదుగురు అలాగే కొనసాగే అవకాశముంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్. లీగ్‌లోని ప్రతి బౌలింగ్ లైనప్‌ను వణికించడానికి ఇది సరిపోతుంది. కర్ణాటకకు చెందిన అభినవ్ మనోహర్ కూడా దిగువ ఆర్డర్‌లో ఫైర్‌పవర్‌ను జోడిస్తాడు. లీగ్‌లో అత్యంత శక్తివంతమైన బ్యాటింగ్ లైనప్ సన్ రైజర్స్ హైదరాబాద్ సొంతం.

# ఎద అందాలతో పిచ్చెక్కిస్తున్న ప్రగ్యాజైస్వాల్






## ‘పుష్ప 3’ వచ్చేది అప్పుడే..

### క్లారిటీ ఇచ్చిన మైత్రీ మూవీ మేకర్స్

అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం ‘పుష్ప 2 ది రూల్’ సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. గతేడాది డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. దాదాపు రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి ప్రభాస్ బాహుబలి 2 పేరు మీద ఉన్న అత్యధిక వసుళ్ల రికార్డును అధిగమించింది. అయితే ఈ సినిమా చివరిలో పార్ట్ 3 ఉండబోతుందంటూ చిత్రబృందం హింట్ ఇచ్చి వదిలేసింది. పుష్ప 3 ది ర్యాంపేజ్ అంటూ 3వ భాగం రాబోతుండగా.. అసలు ఈ ప్రాజెక్ట్ ఉంటుందా అనే డౌట్ అటు అల్లు అర్జున్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్‌కు కూడా కలిగింది. అయితే 3వ భాగం ఉందని తాజాగా తెలిపాడు ఈ చిత్ర నిర్మాత మైత్రీ మూవీ మేకర్స్ అధినేత రవిశంకర్. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. నితిన్ కథానాయకుడిగా నటిస్తున్నాడు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ విజయవాడలోని దుర్గమ్మను దర్శించుకుంది. అనంతరం చిత్రనిర్మాత ప్రెస్‌మీట్‌తో మాట్లాడుతూ.. రిపోర్టర్స్ పుష్ప 3 ప్రస్తావన తీసుకురాగా.. పుష్ప 3పై రవిశంకర్ స్పందిస్తూ.. పుష్ప 3 ర్యాంపేజ్ ఉందని.. వచ్చే ఏడాది షూటింగ్ ప్రారంభించి.. 2028లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు రవిశంకర్ వెల్లడించాడు.

## భారీ ధరకు అమ్ముడుపోయిన నాని ‘హిట్ 3’ ఓటీటీ రైట్స్

అగ్ర కథానాయకుడు నాని సినిమా సినిమాకి తన మార్కెట్‌ను పెంచుకుంటూ పోతున్నాడు. హాయ్ నాన్న, సరిపోదా శనివారం సినిమాలతో హిట్లు అందుకున్న నాని రీసెంట్‌గా కోర్ట్ సినిమాతో మరో హిట్‌ని ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ఓటీటీ రైట్స్‌కి సంబంధించి ప్రస్తుతం ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమా ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ ఏకంగా రూ.54 కోట్లకు దక్కించుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు వైరల్‌గా మారాయి. సినిమా సినిమాకు నాని డిమాండ్ పెరుగుతుండడంతో ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రీసెంట్‌గా కోర్ట్ హిట్టవ్వడం, ఇప్పుడు ఓటీటీ డీల్ చూస్తుంటే నాని పట్టిందల్లా బంగారమవుతుందని టాక్ వినిపిస్తుంది. ఇక హిట్ 3 విషయానికి వస్తే.. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు.





## ద్యార్థులతో కలిసి డ్యాన్స్ ఇరగదీసిన నితిన్, శ్రీలీల

ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్ మూవీ తర్వాత రాబిన్ హుడ్ సినిమాలో మరోసారి జత కట్టారు టాలీవుడ్ హీరో, హీరోయిన్లు నితిన్– శ్రీలీల. భీష్మ సినిమాతో ఫేమస్ అయిన వెంకీ కుడుముల ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటిస్తుండడం విశేషం. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవి శంకర్ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మంకంగా ఈ సినిమాను నిర్మించారు. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్లలో భాగంగా ఇప్పటికే రిలీజైన పోస్టర్స్, సాంగ్స్, టీజర్స్ ఆడియెన్స్ ను బాగా ఆకట్టుకున్నాయి. కాగా సినిమా విడుదల తేదీ దగ్గర పడటంతో రాబిన్ హుడ్ మూవీ టీమ్ ప్రమోషన్లలో స్పీడ్ పెంచింది. ఇందులో భాగంగా తాజాగా రాజమండ్రిలోని ఐఎస్‌టీఎస్ కాలేజీకి వెళ్లారు హీరో, హీరోయిన్లు నితిన్, శ్రీలీల. ఈ సందర్భంగా తమ సినిమా గురించి అక్కడి విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. అనంతరం స్టూడెంట్స్‌తో నితిన్, శ్రీలీల కలిసి ‘వేరెవర్ యు గో’ అనే సాంగ్‌కు అదిరిపోయే స్టెప్పులు వేశారు. నితిన్, శ్రీలీల డ్యాన్స్ కు సంబంధించిన వీడియోను మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. దీంతో ఈ వీడియో కాస్త నెట్టింట వైరల్‌గా మారింది. దీనిని చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ‘జోడీ అదుర్స్.. వావ్ సూపర్.. చాలా బాగా డ్యాన్స్ చేశారు’ అంటూ కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు. రాబిన్ హుడ్ సినిమాలో వెన్నెల కిశోర్, రాజేంద్ర ప్రసాద్, దేవదత్తా నాగ, షైన్ టామ్ చాకో, ఆడుకలం నరేన్, మైమ్ గోపి తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఇక కేతిక శర్మ ఓ స్పెషల్ సాంగ్ లో సందడి చేయనుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com